CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 58 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 4 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 58 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 4 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

## లండన్ లో వరుస సమావేశాలు

- లండన్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
- పారిశ్రామిక దిగ్గజాలతో వరుసగా కీలక సమావేశాలు
- ఎనర్జీ, ఏవియేషన్, సెమీకండక్టర్ రంగాల్లో పెట్టుబడులే ప్రధాన అజెండా
- విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరుకావాలని పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- రోల్స్ రాయిస్, ఆక్టోపస్ ఎనర్జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఫలవంతమైన చర్చలు
- 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని వివరించి పెట్టుబడులకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్‌లో ఉన్నప్పటికీ, రాష్ట్రాభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన అక్కడ పారిశ్రామిక దిగ్గజాలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు లండన్‌లో పలు ప్రముఖ అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులతో భేటీ అయిన ముఖ్యమంత్రి, నవ్యాంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వారికి క్షుణ్ణంగా వివరించారు.

**విశాఖ సదస్సుకు ఆహ్వానం.. ఏపీ విధానాలపై ప్రశంసలు**

ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా జరగనున్న ప్రతిష్ఠాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'కు హాజరు కావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను చంద్రబాబు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలను, పెట్టుబడిదారులకు అందిస్తున్న సహకారాన్ని ఆయన తెలియజేశారు.

వివరాలు 2లో..





## చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి



- రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- ఆర్టీసీ బస్సును ఢీకొని, మీద పడిన కంకర లారీ
- ప్రమాదంలో 19 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లతో పాటు మహిళలు, చిన్నారి
- ఆసుపత్రికి క్షతగాత్రుల తరలింపు, ముగ్గురి పరిస్థితి విషమం
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం పెను విషాదం చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొన్నాయి. ఈ ఘోర ప్రమాదంలో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన లారీ, బస్సుపై బోల్తా పడింది. లారీలోని కంకర మొత్తం ప్రయాణికులపై పడటంతో చాలామంది దాని కింద చిక్కుకుపోయారు. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

వివరాలు 2లో..

## జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు



- కల్తీ మద్యం కేసులో జోగి రమేశ్‌ను ఆధారాలతోనే అరెస్ట్ చేశామన్న కొల్లు
- ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే నకిలీ మద్యం తయారీ చేశారని ఆరోపణ
- జోగి రమేశ్, జనార్దనరావు మధ్య సంబంధాలు బహిరంగమేనని వ్యాఖ్య

వివరాలు 2లో..

## ఏపీకి పెట్టుబడుల జాతర... రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం

- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రూ.9.8 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా 410 ఒప్పందాలు
- రాష్ట్రంలో 7.5 లక్షల ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వ అంచనా
- ఇది ప్రజలు, ప్రభుత్వం, పరిశ్రమల మధ్య త్రైపాక్షిక భాగస్వామ్యం అన్న లోకేశ్
- సదస్సుకు హాజరుకానున్న కేంద్ర మంత్రులు, 45 దేశాల ప్రతినిధులు
- రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

వివరాలు 2లో..




## కార్తీక మాసం రద్దీ: ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

- పవిత్ర కార్తీక మాసం రద్దీపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష
- కాకినాడ జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో భక్తుల భద్రతపై అధికారులకు ఆదేశాలు
- అన్నవరం, పిఠాపురం వంటి క్షేత్రాల్లో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచన
- కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టీకరణ
- క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం

వివరాలు 2లో..



## వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి

### మోదీ, అమిత్ షాలకు ప్రియాంక గాంధీ ప్రశ్న



- సోన్‌బర్సాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రియాంక గాంధీ
- ప్రధానమంత్రి అనవసర విషయాలు మాట్లాడుతున్నారని విమర్శ
- ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాట్లాడటం లేదని ఆగ్రహం

వివరాలు 2లో..

### జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?:

## జగన్‌కు పట్టాభి సవాల్

- అన్ని ఆధారాలతోనే జోగి రమేశ్ ను అరెస్ట్ చేశారన్న పట్టాభి
- వివాదాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలు అని విమర్శ
- జగన్ కుటుంబానికే నకిలీ మద్యం కమీషన్లు అని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:మాజీ ముఖ్యమంత్రి జగన్ పై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి జోగి రమేశ్ ను వైసీపీ నుంచి సస్పెండ్ చేసే ధైర్యం జగన్‌కు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ములకలచెరువు మద్యం కేసులో ఆరోపణలు రాగానే తమ పార్టీ నేత జయచంద్రారెడ్డిని టీడీపీ తక్షణమే సస్పెండ్ చేసిందని గుర్తుచేశారు. టీడీపీకి, వైసీపీకి మధ్య ఉన్న వ్యత్యాసం

వివరాలు 2లో..

### ఈ కక్ష సాధింపు నారా వారి

## కొత్త చట్టంలా మారింది



- కూటమి ప్రభుత్వం ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడుతోందన్న సజ్జల
- జోగి రమేశ్ అరెస్ట్‌తో ప్రభుత్వ వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని మండిపాటు
- నకిలీ మద్యం కేసులో టీడీపీ నేత పాత్రపై ఆధారాలున్నాయని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 'ప్రభుత్వం' అనే పదానికే అర్థం మారిపోయిందని, ప్రభుత్వమే వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతోందని వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

### నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే

## నన్ను 'తీవ్రవాది'గా చేసిందా?

- తనను తీవ్రవాది అన్నారంటూ తేజస్వి యాదవ్‌పై ఒవైసీ ఫైర్
- గడ్డం, టోపీ ఉంటే తీవ్రవాదినవుతానా అని తీవ్రస్థాయిలో ధ్వజం
- తేజస్వి మాట్లాడుతున్నది పాకిస్థాన్ భాష అని ఘాటు విమర్శ

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న కొద్దీ, రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరుకుంటోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తనను "ఎక్స్ ట్రీమిస్ట్ (అతివాది)" అని సంబోధించారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## డయాబెటిస్ ఉన్నవారు నారింజ పండ్లు తినవచ్చు..

బీనారింజ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చలికాలం సీజన్ లో ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా దర్శనమిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో అత్యధిక మొత్తంలో లభించే పండ్లలో నారింజ పండు కూడా ఒకటి. నారింజ పండ్లను అనేక రకాలుగా తీసుకోవచ్చు. వీటిని నేరుగా అలాగే తినవచ్చు. లేదా జ్యూస్ చేసి తాగవచ్చు. ఇతర పండ్లతో కలిపి సలాడ్ రూపంలోనూ తినవచ్చు. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి నారింజ పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కచ్చితంగా ఒక నారింజ పండును తినాలని, దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు ఈ పండ్లను కచ్చితంగా రోజూ తినాలని వారు చెబుతున్నారు.

**విటమిన్ సి..**

నారింజ పండ్లలో అధిక మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి అధికంగా లభించే పండ్లలో నారింజ పండు ముందు వరుసలో నిలుస్తుంది. ఒక మీడియం సైజు నారింజ పండును తింటే మనకు రోజుకు కావల్సిన విటమిన్ సిలో 100 శాతం లభిస్తుంది. విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు తగ్గుతాయి. విటమిన్ సి వల్ల చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. ఇది శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు

**గుండె ఆరోగ్యానికి..**

నారింజ పండ్లను తినడం వల్ల విటమిన్ బి6 అధికంగా లభిస్తుంది. ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి నారింజ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ ఒక నారింజ పండును తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లను తింటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. నారింజ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంచుతుంది.

**డయాబెటిస్ ఉన్నవారు కూడా..**

డయాబెటిస్ ఉన్నవారు సైతం నారింజ పండ్లను తినవచ్చు. ఇందులో భయం చెందాల్సిన పనిలేదు. నారింజ పండ్లను తింటే షుగర్ పెరుగుతుందని అనుకుంటారు. కానీ ఇది అపోహే. ఇందులో నిజం లేదు. ఎందుకంటే నారింజ పండు గ్లైసిమిక్ ఇండెక్స్ విలువ 40గా ఉంటుంది. అందువల్ల ఈ పండును తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా నిర్భయంతరంగా ఈ పండ్లను రోజూ తినవచ్చు. ఇందులో సందేహించాల్సిన పనిలేదు. ఇక ఈ పండ్లలో సిట్రేట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కిడ్నీల్లో స్టోన్లు ఏర్పడకుండా చూస్తాయి. అందువల్ల కిడ్నీ స్టోన్లు ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే మూత్రం పీహెచ్ స్థాయిలు సరైన రీతిలో ఉంటాయి. దీని వల్ల మూత్రాశయం, కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నారింజ పండును రోజుకు ఒకటి చొప్పున తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## వరాలు ప్రకటించడానికి ముందు వాటికి సమాధానం చెప్పండి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీయే కూటమి వరాలు ప్రకటిస్తోందని, గత ఇరవై ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలను ఏఐసీసీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. సోమవారం నిర్వహించిన ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, ప్రధానమంత్రి అనవసర విషయాలన్నీ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీహార్‌లో ఎన్డీయే ప్రభుత్వం అవినీతి, దుష్పరిపాలనపై మాత్రం నోరు మెదపడం లేదని మండిపడ్డారు. దేశాన్ని, బీహార్‌ను అవమానించారని ప్రతిపక్ష నాయకులపై ప్రధాని ముద్ర వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో కొత్తగా 'అవమానాల మంత్రిత్వ శాఖ'ను ఏర్పాటు చేయాలని ఎద్దేవా చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా దేశాన్ని, బీహార్‌ను అవమానిస్తున్నారని విమర్శలు చేయడమేమిటని అన్నారు. ఎన్నికలు ఉన్నాయనే కారణంతో వరాలు ప్రకటించడం కంటే ముందు ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీహార్ ప్రభుత్వాన్ని నితీశ్ కుమార్ నడపడం లేదని, ప్రధానమంత్రి, ఇతర వృద్ధులు ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రిస్తున్నారని అన్నారు. ప్రజల ఓటు హక్కును లాక్కునేందుకు చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి యువత ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళుతోందని, వారికి ఉపాధి అవసరమని అన్నారు.

# జోగి రమేశ్‌కు సహకరిస్తే పోలీసులపైనా చర్యలు

కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేశ్‌ను పూర్తి ఆధారాలతోనే పోలీసులు అరెస్టు చేశారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో భాగంగానే జోగి రమేశ్ నకిలీ మద్యం తయారు చేయించారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసులో అన్ని ఆధారాలూ సేకరించిన తర్వాతే చట్టపరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్‌కు, మరో నిందితుడైన జనార్ధనరావుకు మధ్య ఉన్న సంబంధం అందరికీ తెలిసిందేనని అన్నారు. జనార్ధనరావు నేరుగా జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు నిర్ధారించే సీసీటీవీ ఫుటేజ్ కూడా తమ వద్ద ఉందని ఆయన వెల్లడించారు. బీసీల గురించి మాట్లాడే నైతిక అర్హత జోగి రమేశ్‌కు ఏమాత్రం లేదని విమర్శించారు. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఎవరూ జోక్యం చేసుకోవద్దని మంత్రి హెచ్చరించారు. ఒకవేళ పోలీసు శాఖలో ఎవరైనా అధికారులు ఉద్దేశపూర్వకంగా జోగి రమేశ్‌కు అనుకూలంగా వ్యవహరించినా, కేసును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుందని, దోషులు ఎవరైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

# వ్యక్తిగత పర్యటనలోనూ సీఎం చంద్రబాబు పెట్టుబడుల వేట...

- మొదటి పేజీ తరువాయి

"గతంలో ఉన్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' స్థానంలో తాము 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నూతన విధానాన్ని అమలు చేస్తున్నాము, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను అత్యంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నాము" అని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రానికి ఆదాయంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి కల్పించే పరిశ్రమలకు రెడ్ కార్పెట్ పరుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా భవిష్యత్తును శాసించే గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఏవియేషన్ వంటి కీలక రంగాలపై దృష్టి సారించాలని ఆయన పారిశ్రామికవేత్తలను కోరారు.

**ఆక్టోపస్ ఎనర్జీతో ఇంధన రంగంపై చర్చలు**

ఈ సమావేశాల పరంపరలో భాగంగా, లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా పేరుగాంచిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్ గెరాల్డ్ తో సీఎం భేటీ అయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకుందని తెలిపారు. అమరావతి, విశాఖపట్నం వంటి నగరాల్లో స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్, ఆధునిక టెక్నాలజీతో కూడిన విద్యుత్ సరఫరా, నియంత్రణ వంటి రంగాల్లో పనిచేసేందుకు ముందుకు రావాలని ఆక్టోపస్ ఎనర్జీని ఆహ్వానించారు. విద్యుత్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక పాలసీలను వివరిస్తూ, విశాఖ సదస్సుకు పక్కా ప్రతిపాదనలతో రావాలని కోరారు.

**రోల్స్ రాయిస్‌తో ఏవియేషన్ రంగంపై దృష్టి**

అనంతరం, ఏరో ఇంజిన్లు, డీజిల్ ప్రొపల్షన్ సిస్టమ్స్ తయారీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రోల్స్ రాయిస్ గ్రూప్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఆ సంస్థ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీఓ) నిక్కీ గ్రేడీ స్మిత్‌తో చర్చలు జరిపారు. ఏపీలో ఏరోస్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి అనువైన పారిశ్రామిక వాతావరణం ఉందని తెలిపారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఉన్న మిలిటరీ ఎయిర్ ట్రైనింగ్ ప్రస్తావిస్తూ, అక్కడ విమానాల మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ (ఎంఆర్ఓ) యూనిట్ ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. అలాగే, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఏవియేషన్ ఎకోసిస్టం, ఎంఆర్ఓ ఫెసిలిటీ ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను ప్రస్తావించారు. విశాఖ, తిరుపతిలలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని రోల్స్ రాయిస్ ప్రతినిధులను సీఎం కోరారు.

**సెమీకండక్టర్, బ్యాటరీ రంగాల్లో పెట్టుబడులకు ఆసక్తి**

ఈ పర్యటనలో భాగంగా ఎస్ఆర్ఏఎమ్ %డ% ఎమ్ఆర్ఏఎమ్ గ్రూప్ ఛైర్మన్ శైలేష్ హిరానందాని, శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ డైరెక్టర్ సంపత్ కుమార్ మల్లయతో కూడా ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ చర్చల ఫలితంగా, రాష్ట్రంలో సెమీ కండక్టర్ల, అధునాతన ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటుపై ఎస్ఆర్ఏఎమ్ %డ% ఎమ్ఆర్ఏఎమ్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను కూడా సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. వ్యక్తిగత పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్ర భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి దార్శనికతతో చేస్తున్న ఈ ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ సమావేశాల్లో ముఖ్యమంత్రితో పాటు వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## కార్తీక మాసం రద్దీ: ఆలయాల్లో భద్రతపై పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకు భక్తుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో, కాకినాడ జిల్లా పరిధిలోని పుణ్యక్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలకు కార్తీక మాసంలో భక్తులు భారీ సంఖ్యలో వస్తారని, ఆ రద్దీని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "కాశీబుగ్గ ఘటనను దృష్టిలో ఉంచుకొని దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రసిద్ధ క్షేత్రాలతో పాటు ప్రైవేట్ సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాల జాబితాను కూడా సిద్ధం చేసి, వాటి వద్ద రద్దీని పర్యవేక్షించాలి" అని అధికారులను ఆదేశించారు. ఈ నెల 5వ తేదీన కార్తీక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ తర్వాత రోజుల్లో రద్దీ అనూహ్యంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేసుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భారీగా ఉంటుందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. "భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలి. ఆలయ పరిసరాలు, క్యూ లైన్ల వద్ద సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉండాలి. తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి పారిశుధ్యాన్ని కాపాడాలి. రద్దీకి తగినట్లు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలి. ఆలయాల సమీపంలోని జాతీయ రహదారులపై ట్రాఫిక్‌ను నియంత్రిస్తూ ప్రమాదాలు జరగకుండా చూడాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో వైద్య శిబిరాలను కూడా ఏర్పాటు చేయాలి" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏపీకి పెట్టుబడుల జాతర... రూ.9.8 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలకు రంగం సిద్ధం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో భారీ ముందడుగు వేస్తోంది. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 'సీఐఐ భాగస్వామ్య సదస్సు'ను నిర్వహించనుంది. ఈ సదస్సు ద్వారా రాష్ట్రంలోకి రూ.9.8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, 7.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే దిశగా కీలకమైన 410 అవగాహన ఒప్పందాలు (%ఎంఓయు%) కుదరనున్నాయని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ సదస్సు కేవలం పెట్టుబడులకే పరిమితం కాకుండా.. ప్రజలు, ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థల మధ్య ఒక బలమైన త్రైపాక్షిక భాగస్వామ్యానికి నాంది పలుకుతుందని స్పష్టం చేసింది. ఈ సదస్సు వివరాలను ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలను సృష్టించాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ సదస్సు ఒక ఉత్ప్రేరకంగా (కెటలిస్ట్) పనిచేస్తుందని ఆయన అభివర్ణించారు. అభివృద్ధిని కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి విస్తరింపజేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి వచ్చే ప్రతి పెట్టుబడి, యువత సాధికారతకు దోహదపడాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, "వేగాన్ని కోరుకునే కంపెనీలు, ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకుంటాయి" (%కంపెనీస్ దట్ వాంట్ స్పీడ్ చూజ్ ఆంధ్రప్రదేశ్%) అనే నినాదాన్ని ఆయన ఆవిష్కరించారు. "ఈ సదస్సు మన ప్రజలు, మా ప్రభుత్వం, భవిష్యత్ ప్రణాళికలు కలిగిన కార్పొరేట్ సంస్థల మధ్య ఒక గొప్ప భాగస్వామ్యం. ఇక్కడ కుదిరే ప్రతి ఒప్పందం మన యువత కలలకు మేము ఇచ్చే హామీ. ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం అంటే వేగాన్ని, నమ్మకాన్ని, అవకాశాన్ని ఎంచుకోవడమే. తెలుగు వారి ఆత్మగౌరవం పునరుద్ధరణ, ప్రపంచ స్థాయి నాయకత్వం కోసం నిర్మించిన వేదిక ఇది" అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

సదస్సు ముఖ్యాంశాలు, ప్రముఖుల హాజరు

ఈ రెండు రోజుల సదస్సులో మొత్తం 48 సెషన్లు జరుగనున్నాయి. ఇందులో ఒక ప్లీనరీ, 27 టెక్నికల్ సెషన్లు, 3 స్టాండలోన్ సెషన్లు, 11 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక సెషన్లు ఉంటాయి. జీ20 సభ్య దేశాలతో సహా 45 దేశాల నుంచి 300 మంది విదేశీ ప్రతినిధులు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొననున్నారు. ఈ సదస్సు ప్రాధాన్యతను తెలియజేస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి పలువురు కీలక మంత్రులు హాజరు కానున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డా. జితేంద్ర సింగ్ వంటి ప్రముఖులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతు తెలపనున్నారు. అంతేకాకుండా, ఒప్పందాలతో పాటు రాష్ట్రంలో వికేంద్రీకృత అభివృద్ధిని బలపరుస్తూ, 2.5 లక్షల ఉద్యోగాలను సృష్టించే రూ.2.7 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు కూడా చేయనున్నారు.

**గత 16 నెలల ప్రగతి.. కంపెనీలు ఏపీని ఎందుకు ఎంచుకుంటున్నాయి?**

గత 16 నెలల్లో తమ ప్రభుత్వం సాధించిన పారిశ్రామిక ప్రగతిని లోకేశ్ ప్రముఖంగా ప్రస్తావించారు. ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1.5 లక్షల కోట్లతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌ను నెలకొల్పేందుకు కేవలం 14 నెలల్లోనే ఫాస్ట్-ట్రాక్ పద్ధతిలో అనుమతులు ఇచ్చామని గుర్తుచేశారు. గూగుల్ సంస్థ విశాఖలో డేటా, ఏఐ హబ్ ఏర్పాటుకు సుమారు రూ.15 బిలియన్ల పెట్టుబడి పెట్టడం, బీపీసీఎల్ రిఫైనరీ విస్తరణకు రూ.1 లక్ష కోట్లు, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ కోసం రూ.1.65 లక్షల కోట్లు కేటాయించడం వంటివి రాష్ట్రంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. దేశంలోని టాప్-10 సోలార్ తయారీదారులలో ఐదు కంపెనీలు తమ కార్యకలాపాల విస్తరణకు ఏపీని ఎంచుకున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర ప్రభుత్వంతో నిర్మాణాత్మక భాగస్వామ్యం, సింగిల్ విండో విధానం ద్వారా ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం వంటి కారణాల వల్లే కంపెనీలు ఏపీ వైపు చూస్తున్నాయని లోకేశ్ విశ్లేషించారు. రాష్ట్రంలో ఉన్న నైపుణ్యం గల యువశక్తి టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలను ఆకర్షిస్తోందని, గ్లోబల్-గ్రేడ్ లాజిస్టిక్స్, నిరంతర విద్యుత్ సరఫరా, కనెక్టివిటీ వంటివి గూగుల్ వంటి టెక్ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి కారణమవుతున్నాయని తెలిపారు.

### నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను 'తీవ్రవాది'గా చేసిందా?

- మొదటి పేజీ తరువాయి

కిషన్‌గంజ్‌లో జరిగిన ఓ ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ, తేజస్విపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక ఇంటర్వ్యూలో, ఒవైసీతో పొత్తు ఎందుకు పెట్టుకోలేదని తేజస్విని అడగ్గా.. "ఒవైసీ ఒక అతివాది, ఛాందసవాది... తీవ్రవాది" అని సమాధానమిచ్చారని అసదుద్దీన్ ఆరోపించారు. "నా ముఖంపై గడ్డం, తలపై టోపీ ఉండటమే నన్ను తీవ్రవాదిగా చేసిందా? నేను నా మతాన్ని గర్వంగా పాటిస్తున్నందుకే నన్ను ఇలా అంటారా? మీ తండ్రి (లాలూ ప్రసాద్ యాదవ్)కి భయపడని వాడిని, లొంగని వాడిని చూసి మీకు ఇంత ద్వేషమా?" అని ఒవైసీ ప్రశ్నించారు. తేజస్వి యాదవ్ పాకిస్థాన్ భాష మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఒవైసీ ప్రసంగం, తేజస్వి వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను ఎంఐఎం పార్టీ 'ఎక్స్'లో పంచుకుంది. 2025 బీహార్ ఎన్నికల కోసం మహాఘట్‌బంధన్‌తో సీట్ల సర్దుబాటుకు ఎంఐఎం ప్రయత్నించింది. దాదాపు ఆరు స్థానాలు ఆశించినప్పటికీ, ఆర్జేడీ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఒవైసీ, తేజస్విపై విమర్శల దాడి పెంచారు. రాష్ట్రంలోని 243 స్థానాల్లో 100 స్థానాల్లో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, అవసరమైతే భావసారూప్యత కలిగిన పార్టీలతో కలిసి 'థర్డ్ ఫ్రంట్' ఏర్పాటు చేస్తామని ఒవైసీ ప్రకటించారు. 2020 ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ సీమాంచల్ ప్రాంతంలో 5 స్థానాలు గెలుచుకుంది. అయితే, గెలిచిన ఐదుగురిలో నలుగురు ఎమ్మెల్యేలు తర్వాత ఆర్జేడీలో చేరారు. బీహార్ జనాభాలో 17.7 శాతం ఉన్న ముస్లింలకు సరైన రాజకీయ నాయకత్వం లేదని, ఆ లోటును తాము భర్తీ చేస్తామని ఒవైసీ చెబుతున్నారు. ఆర్జేడీకి సాంప్రదాయంగా ఉన్న 'ముస్లిం-యాదవ్ (%ఎంవై%)' ఓటు బ్యాంకును చీల్చడమే లక్ష్యంగా ఒవైసీ పావులు కదుపుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలు ఎన్డీయే, మహాఘట్‌బంధన్ కూటములకు ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

### చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి, తిరిగి హైదరాబాద్‌లోని కార్యాలయాలు, కళాశాలలకు వెళ్తున్న వారే వీరిలో అధికంగా ఉన్నారు. ప్రయాణికుల ఆర్తనాదాలతో ప్రమాద స్థలం హృదయవిదారకంగా మారింది. మృతుల్లో బస్సు డ్రైవర్ దస్తగిరి, లారీ డ్రైవర్ సహా 12 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మూడు జేసీబీల సహాయంతో కంకరను తొలగించి, అందులో చిక్కుకున్న వారిని బయటకు తీస్తున్నారు. ఇప్పటివరకు కండక్టర్ రాధ సహా 15 మందిని సురక్షితంగా కాపాడారు. ఈ క్రమంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్షతగాత్రులకు అత్యున్నత వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధితుల కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారు. మృతులందరి పోస్టుమార్టం ఉస్మానియా ఆసుపత్రిలో ఒకేచోట నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది.

### జోగి రమేశ్ ను సస్పెండ్ చేయగలరా?: జగన్‌కు పట్టాభి సవాల్

- మొదటి పేజీ తరువాయి

ఇదేనని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నకిలీ మద్యం కేసును పక్కదారి పట్టించేందుకే జగన్ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. పక్కా ఆధారాలతోనే జోగి రమేశ్ ను అధికారులు అరెస్ట్ చేశారని, ఇందులో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని తెలిపారు. ఈ కేసులో నిందితులైన అద్దేపల్లి సోదరులతో జోగి రమేశ్ జరిపిన ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాటింగ్‌లు వాస్తవం కాదా? అని పట్టాభి నిలదీశారు. "నకిలీ మద్యం దందా ద్వారా వైసీపీ నేతలు కోట్లాది రూపాయలు దండుకున్నది నిజం కాదా? విదేశాల్లో నడిచిన దందాను ఇక్కడ కూడా అమలు చేయడానికి శిక్షణ ఇచ్చి, నకిలీ మద్యం తయారు చేయించింది వాస్తవం కాదా?" అని పట్టాభి ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మొత్తం వ్యవహారం జగన్ కుటుంబ సభ్యులకు కమీషన్లు ముట్టజెప్పడానికే సాగిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. నైతిక విలువలు ఉంటే తక్షణమే జోగి రమేశ్ పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఈ కక్ష సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యక్తులను గాలికి వదిలేసి ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు దిగుతోందని ఆరోపించారు. మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్‌తో వీరి వికృత చేష్టలు పరాకాష్టకు చేరాయని ఆయన విమర్శించారు. నకిలీ మద్యం కేసు వ్యవహారం సజ్జల మాట్లాడుతూ, ఈ వ్యవహారంలో టీడీపీ నేత జయచంద్రారెడ్డి పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని, అందుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. జయచంద్రారెడ్డి మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి, వారి షాపుల్లోనే అమ్ముతున్నారని ఆరోపించారు. ఆయనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్‌లోనూ స్పష్టంగా పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇంత స్పష్టంగా ఆధారాలున్నా, వాస్తవాలను పక్కనపెట్టి వైసీపీ నేతలపై నెపం మోపడానికి జోగి రమేశ్‌ను అసంబద్ధంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోయాయని సజ్జల ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ గ్రూపుల గొడవల్లో జరిగిన జంట హత్యల కేసును తమ పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై పెట్టారని అన్నారు. ఇటీవలే మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారం చేస్తే, సంబంధం లేని వైసీపీ కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిచి వేధిస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా కేసుల్లో గంజాయి పెట్టి అరెస్ట్ చేస్తే హైకోర్టు కూడా పోలీసుల తీరును మొట్టికాయలు వేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో లోకేశ్ 'రెడ్ బుక్' పాలన నడుస్తోందని, ఆయన నేతృత్వంలో విధ్వంసకర పాలన సాగిస్తున్నారని సజ్జల విమర్శించారు. "ప్రతిపక్షం గొంతు వినిపించకుండా చేయడానికే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కేవలం వాంగ్మూలాల ఆధారంగా వైసీపీ నేతలను అరెస్ట్ చేసి జైల్లో పెడుతున్నారు. కక్ష సాధింపే 'నారా వారి కొత్త చట్టం'లా మారింది" అని ఆయన వ్యాఖ్యానించారు. జోగి రమేశ్ ఇంట్లో సీసీటీవీలు, హార్డ్ డిస్క్‌లు దొరికాయంటూ చట్టాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తున్నారని, నేరం చేయకపోయినా తమ నేతలు శిక్షకు గురవుతున్నారని అన్నారు. ఇన్ని జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలు మాత్రం ఆగడం లేదని సజ్జల విమర్శించారు.

పెన్ పవర్ ప్రకాశం

## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు



**దొనకొండ నవంబర్ 3 పెన్ పవర్**

మండల కేంద్రంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని వేం చేసియున్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి తెల్లవారుజామున 4 గంటల నుండి మహన్యాస పూర్వకంగా నమక చమకాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించడం జరిగింది అధిక సంఖ్యలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి అభిషేక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంనారు వచ్చిన భక్తులకు మణిబాబు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ట్రంకురోడ్డు విస్తరణకు రైట్ రైట్

## - 80 అడుగుల మేర విస్తరించేందుకు కౌన్సిల్ ఆమోదం

### - మొంథా తుఫాన్ ఫైటర్స్ గా ప్రశంసలు పొందిన ఎమ్మెల్యే దామచర్ల, కమిషనర్ వెంకటేశ్వరలకు కౌన్సిల్ అభినందనలు






**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 03**


ఒంగోలు నగరంలోని ట్రంకు రోడ్డును 80 అడుగుల మేర విస్తరించేందుకు ఒంగోలు నగరపాలక సంస్థ కార్పొరేషన్ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన కార్పొరేషన్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో ట్రంకు రోడ్డు 80 అడుగుల విస్తరణ తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. 75 అంశాలను అజెండాలో పొందుపరచగా ఒక అంశాన్ని వాయిదా వేస్తూ ,ఏడు అంశాలను రద్దు చేశారు. సమావేశం ప్రారంభంలో ఇటీవల ఒంగోలు నగరంలో సంభవించిన మొంథా తుఫాన్ పై సుదీర్ఘ చర్చ జరిగింది. తుఫాన్ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు, కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేషన్ సిబ్బంది సమర్ధవంతంగా పనిచేసి, తుఫాన్ ముప్పు నుంచి ఒంగోలు నగర ప్రజలను కాపాడారని పలువురు కార్పొరేటర్లు కొనియాడారు. తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొన్నందుకు గాను ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, కమిషనర్ వెంకటేశ్వరరావులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడాన్ని కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు అభినందించారు. తుఫాన్ లో ఎమ్మెల్యే తో పాటు మేయర్ ,మొత్తం కార్పొరేషన్ యంత్రాంగం, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ఎంతో కష్టపడి పని చేశారని, వారందరికీ అభినందనలు తెలుపుతున్నామని పలువురు కార్పొరేటర్లు ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి తుఫాన్లు వచ్చినప్పుడు ఎదుర్కొనేందుకు సిద్ధంగా పోతు రాజు కాలువ, నల్లవాగులను ఆధు నికరించాలని, పలు డ్రైన్లు అభివృద్ధి చేయాలని పలువురు కార్పొరేటర్లు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోతురాజు కాలువ ఆధునికరణకు సంబంధించి రూ .150 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగింది అన్నారు. నగరంలో మొత్తం డ్రైనేజీలను అభివృద్ధి చేసేందుకు రూ.750 కోట్లు నిధులు అవసరమవుతాయని, ఈ మేరకు డిపిఆర్ సిద్ధం చేశామని వివరించారు. మంగమ్మ కళాశాల సమీపంలో కాలవలు ఆక్రమణలకు గురి అయ్యాయని, వాటితోపాటు నగరంలోని పలుచోట్ల డ్రైన్లు ఆక్రమణలు తొలగించాలని జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ సూచించారు.

**సమస్యలను ప్రస్తావించిన కార్పొరేటర్లు...**

కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు వారి డివిజన్ ల పరిధిలోని సమస్యలను ప్రస్తావించారు. రాంనగర్ గ్రీన్ బెల్ట్ పనులు కొనసాగించే విషయంలో అధికారులు మెతక వైఖరి అవలంబిస్తున్నారని కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణలు తొలగింపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

## నిర్ణీత గడువు లోపు అర్జీలు పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 03**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులు మరల రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతి, మాధురి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన సమస్యలను నిర్ణీత గడువు లోపు చిత్తశుద్ధితో పరిష్కరించడంతో పాటు దరఖాస్తులు మరల రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక, వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం, దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా.. లేదా అన్న విషయాన్నీ అధికారులు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని, అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నాయనానందకరంగా
# పరమ శివునికి మహారుద్రాఅభిషేకం

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్3**

గిద్దలూరు పట్టణం, ఒంగోలు రోడ్డులో పొలంరెడ్డి బాలకృష్ణారెడ్డీ సౌజన్యంతో గిద్దలూరు నియోజకవర్గ దేవాలయాల కమిటీ అధ్యక్షుడు చేరెడ్డి యర్రారెడ్డి బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోటి దీపోత్సవ వేడుకలు నాయనానందకరంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల్లో రెండవ రోజు ఆదివారం 10 అడుగుల మృతిక మట్టి శివలింగానికి మహా రుద్రాభిషేకం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సాధుసంతులు నేత్రపరవంగా అభిషేకం నిర్వహించారు . ముందుగా గంగాజలం , పంచామృతాలు , సుగన్ధ పరిమళ పుష్పాలు, వివిధ సుగంధ ద్రవ్యాలతో , నవధాన్యాలతో , రుద్రాక్ష లతో అభిషేకించారు .ఆనంతరం చితాభస్మాభిషేక కన్నులపండువుగా సాధువులు నిర్వహించి భక్తులను ఆధ్యాత్మిక దొలికల్లో ముంచెత్తారు. ప్రాంగణంలో శివనామ స్మరణ తో మారుమోగింది. అభిషేకానికి తగ్గట్లు సాధువులు మంగళ వాయిద్యాలను , డమరకం , శంఖులను ఘంటానాధం లయబధంగా మ్రోగించి రక్తికట్టించారు. అభిషేకానతరం స్వామికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి అష్టోత్తర శతనామావళి తో ప్రత్యేక పూజలునిర్వహించారు ఈ అభిషక కార్యక్రమం ఆద్యంతం నేత్రపర్వవంగా సాగింది. ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అభిషేక కార్యక్రమం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు. ఇలకైలాసం దిగి వచ్చిందా అనే తన్మయత్వం లో భకులు తెలియాడారు. ఇంతటి మారుద్రాభిషేకం గిద్దలూరు లో జరగటం ఇదే ప్రధమం కావటంతో భకులు వేలల్లో తరలివచ్చి మాహాదేవుని నిజరూపం చూసి తరించారు ఈ కోటి దీపోత్సవ వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు పాల్గోని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు కైలాసవాసుడు దిగివచ్చి ఇక్కడ అభిషేకం చేయించుకున్నాడా అని అనిపించింది పేర్కొన్నారు. సాధు సంతులు పరమ శివలింగాన్ని సుగంధ ద్రవ్యాలతో పుష్పాలతో అభిషేకిస్తుంటే రెండు నేత్రాలు చాలలేదని , ఆధ్యాత్మికంగా తన్మయత్వం లో మ్యూనిగిపోయామన్నారు . ఇంతటి మహత్కార్యక్రమాని గిద్దలూరు లో నిర్వహించటం గిద్దలూరు గడ్డఎంతోపుణ్యంచేకుందన్నారు. కార్యక్రమంనిర్మావకులను ఆయన అభినందించారు . అనంతరం ప్రధమ కార్తీకదీపాన్ని అశోకరెడ్డి దంపతులు వెలిగించి కోటి దీపోత్సవాని ప్రారంభించారు. కోటి దీపాలు ఒక్కసారిగా వెలగటంతో పున్నమి చంద్రుడు భువి పైకి డిగివచ్చాడనిపించింది. నియోజకవర్గ కేంద్రంలో కార్తీక మాసంలో ఇలాంటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం నియోజకవర్గంలోనే ప్రథమం అని, పట్టణ ప్రజలు , నలుమూలల నుంచి వేలాది మంది ప్రజలు పాల్గొన్న కార్యక్రమంలో తాము పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని, అశోకరెడ్డి పేర్కొన్నారు.

నేత్ర పర్వవంగా నిర్వహించిన
అమ్మచారిటబుల్ ట్రస్ట్ సాధు సంతులు
చితాభస్మాభిషేక ,శివనామ స్మరణతో మార్మోగిన
కోటి దీపోత్సవ ప్రాంగణం
కైలాసమే భువిపైకి దిగివచ్చిందా అనిపించే రీతిలో
లయబధంగా వాయిద్యాలు, వినసొంపుగా
కోటి దీపోత్సవంలో పాల్గొన్న
ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు







వివిధ







# భైరవకోనలో భక్తుల సందడి


# కార్తీక దీపాలతో కళకళలాడిన శైవక్షేత్రం

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 3**


జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనకార్తీకమాసపు పవిత్ర సోమవారంతో భైరవకోన ఆధ్యాత్మిక క్షేత్రం భక్తి తరంగాలతో నిండిపోయింది. తెల్లవారుజామున నుంచే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు మహిళలు భైరవకోన ఆలయానికి చేరుకున్నారు భైరవకోన భక్తులతో కిటకిటలాడింది సుదీర్ఘ పర్వత మార్గాలు, సస్యశ్యామల వాతావరణం మధ్య భక్తుల కేరింతలు, "హర హర మహాదేవా", "ఓం నమః శివాయ" నినాదాలతో భైరవకోన ప్రాంతం మార్మోగిపోయింది.జలపాత స్నానానంతరం భక్తులు దుర్గభర్గులేశ్వరస్వామి, శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, శివలింగాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ ఆవరణ అంతా కార్తీక దీపాల కాంతులతో ప్రకాశించి భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు దీపారాధనలు చేసి, ఆలయ ప్రాంగణమంతా భక్తిశ్రద్ధలతో వెలిగించిన కార్తీక దీపాలతో నిండిపోయి ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయింది భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కార్యనిర్వాహణాధికారి డి. వంశీకృష్ణారెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యాంసుందర్ రాజు పర్యవేక్షణలో విస్తృత ఏర్పాట్లు చేశారు. జలపాతం వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఆలయ ఆవరణలో క్యూలైన్లు, తాగునీటి సౌకర్యాలు, భక్తులు సులభంగా స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అర్చకులు గోత్రనామాలతో భక్తులకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్తీక



సోమవారం పుణ్య దినం కావడంతో భైరవకోనలో భక్తులతో కళకళలాడింది ఆధ్యాత్మిక సంగీతం, దీప కాంతులు, హరినామ స్మరణతో భైరవకోన చుట్టూ ఉన్న పర్వతాలూ భక్తి సౌరభంతో కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు దీపరాధనాల చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## ఎంబ్రాయిడరీ.. మగ్గం వర్క్ నందు ఉచిత శిక్షణ




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 03**

రూడ్ సెట్ సంస్థ లో ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ నందు ఉచిత శిక్షణ ఒంగోలు రూడ్ సెట్ సంస్థ లో నవంబర్ 24వ తేదీ నుంచి 31 రోజుల పాటు ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ నందు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతాలకూ చెంది ఉండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. శిక్షణ కాలం లో భోజనం, వసతి ఉచితంగా కల్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు, నమోదు కొరకు ఈ 8309915577 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## పాతాళ నాగేశ్వరుని దర్శించుకున్న తహాశిల్దార్ ఆంజనేయరెడ్డి దంపతులు





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 3**

గిద్దలూరు కు దక్షిణ భాగంలో సగిలేరు నది ఒడ్డున వెలసి దక్షణ కాశీగావెలుగొందుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం తహసిల్దార్ ఎమ్ ఆంజనేయ రెడ్డి, దంపతులు కుటుంబ సమేతంగా పాతాళ నాగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యక అభిషేకం నిర్వహించారు. అనంతరం పార్వతి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ చిక్కుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు అనిల్ శాస్త్రి అంజనేయరెడ్డి దంపతులకు వేదాశీస్సులు అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు , స్వామివారి చిత్ర పటాని అందజేశారు . కార్తీక రెండవ సోమవారం భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు.

## స్కిల్ కాంపిటేషన్ ప్రాజెక్టులో విద్యార్థుల ప్రదర్శన




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 3**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో భాగంగా స్కిల్ కాంపిటేషన్ కార్యక్రమం ను ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో 9వ, 10వ తరగతి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు విద్యార్థినీ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను ప్రతిబింబించేలా వివిధ రకాల ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించగా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు మరియు ఇతర విద్యార్థులు వాటిని ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమాన్ని ఒకేషనల్ ట్రైనర్లు బి.వి. రాధాకృష్ణ, ఎం.రవి, పి.మహేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసాబేగం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు భవిష్యత్తులో వారికి బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంను విజయవంతంగా సాగేందుకు సహకరించిన ఉపాధ్యాయులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### నవంబర్ 8, 9 తేదీలలో దరిశిలో జరిగే

## సిఐటియు జిల్లా మహాసభలకు తరలిరండి



**దొనకొండ నవంబర్ 3 పెన్ పవర్**

మండలంలో కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుతున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక కర్షక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మహాసభల కరపత్రాలను మండల కేంద్రమైన దొనకొండలో పంచాయతీ కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు సిఐటియు మండల కన్వీనర్ చిరుపల్లి. అంజయ్య మాట్లాడుతూ శ్రామిక వర్గ విముక్తి లక్ష్యంగా 1970 లో ఏర్పడిన సిఐటియు కార్మిక వర్గ హక్కులు సాధన కోసం, చట్టాల సంరక్షణ కోసం సమరశీల పోరాటాలు సాగిస్తున్నదని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను, వ్యవసాయ రంగాన్ని దివాల తీయించే విధానాలను అనుసరిస్తున్నదని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వాతంత్రానికి పూర్వం నుండి విరోచత పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 కోడ్లుగా మార్చారని అన్నారు. తరతరాలుగా కార్మిక వర్గం, దేశ ప్రజలు త్యాగాలతో స్థాపించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డగోలుగా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూటికి 60 శాతం పైగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతు, కూలీలను సంక్షోభంలోకి నడుతున్నారని అన్నారు. గ్రామీణ పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ దుర్మార్గ విధానాలపై ప్రజలు పోరాటాల్లోకి వస్తుంటే వారిని ప్రక్కదారి పట్టించేందుకు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. దేశంలో లౌకిక రాజ్యాంగం, ప్రజాస్వామిక విలువలు పతనం అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంచలేదని, రెగ్యులరైజేషన్ ఊసే లేదని, స్కీం వర్కర్ల వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత, చట్టబద్ధ సౌకర్యాలు అమలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఎనిమిది గంటల పని దినాన్ని సవరించి 13 గంటలకు పెంచే చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నవంబర్ 8, 9 తేదీలలో దర్శి లో జరిగే జిల్లా 13 వ మహాసభలకు జిల్లాలోని కార్మిక వర్గ నాయకులందరూ హాజరవుతారని తెలిపారు. 8వ తేదీ ఉదయం దర్శి లో జరిగే ప్రదర్శన, బహిరంగ సభకు మండలంలోని ఆశాలు, అంగనవాడీలు, గ్రామపంచాయతీ వర్కర్లు, స్వచ్ఛభారత్ కార్మికులు, ఆటో ముఠా తదితర రంగాల్లో పనిచేసే కార్మిక కర్షక కష్టజీవులంతా తరలిరావాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిటియు మండల ఉపాధ్యక్షులు పులుకూరి లుకయ్య, నాయకులు దాసు, దాసు, ఓర్పు, మర్యా రాణి, మేరీ, ఆరవరాణి, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నివారించండి

**- నగర కమిషనర్ కు జిల్లా కలెక్టర్ ఆదేశం**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 03**

ఒంగోలు పట్టణం లో కుక్కల కాటు వలన వచ్చే రెబిస్ ప్రాణాంతక వ్యాధి వలన ప్రజలు గురికాకుండా కుక్కల నియంత్రణ చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు కు జిల్లా కలెక్టర్ పి . రాజా బాబు ఆదేశించారు. కుక్కల కాటు వలన వచ్చే రెబిస్ ప్రాణాంతక వ్యాధి వలన ప్రజలు గురికాకుండా కుక్కల నియంత్రణ చేయాలని కోరుతూ ప్రజా సమస్యల వేదిక మీకోసం కార్యక్రమంలో సోమవారం ప్రజా సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ పి .రాజా బాబుకు వినతి పత్రం అందజేశారు. అర్జీలో పట్టణంలోని పురప్రముఖులు, డాక్టర్లు, వ్యాపారస్థులు , న్యాయవాదులు,వివిధ వర్గాల ప్రజలు వందకుపైగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరు మున్సిపల్ కమిషనర్ ను పిలిచి కుక్కల బెడదను పట్టణంలో తగ్గించుటకు స్పెషల్ డ్రైవ్ తీసుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్జా లక్ష్మీ ప్రసాదరావు,గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు పేరం సత్యం,బి.సి.సమన్వయ కమిటీ రాష్ట కార్యదర్శి ధరణికోట లక్ష్మీ నారాయణ, ఎ ఐ బి యస్ పి రాష్ట్ర కార్యదర్శి పి.వెంకటస్వామి,విశ్రాంత డిప్యూటీ కలెక్టరు పి.పేరయ్య, ఒ.పి.డి.ఆర్.రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర రావు,ప్రజా కవి పిన్నిక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాలక్షేపం కోసమే కోటి సంతకాల సేకరణ

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల

**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 3,**

వైసిపి నాయకులు చేస్తున్న కోటి సంతకాల సేకరణ కేవలం వారి కాలక్షేపానికి మాత్రమేనని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం నాడు ఆయన పొదిలి పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకుల పనితీరుపై మండిపడ్డారు. కోటి సంతకాల పేరుతో వైసీపీ నాయకులు ఆడుతున్నది పూర్తి నాటకమని కందుల కొట్టి పారేశారు. పొదిలి పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. గతంలో కంటే ప్రస్తుతం పొదిలిలో సాగర్ నీటి సరఫరా పరిస్థితి చాలా వరకు చక్కబడిందని కందుల చెప్పారు. అయినప్పటికీ పొదిలిలో పూర్తిస్థాయిలో సాగర్ నీటి సరఫరా జరిగేందుకు సమస్యను జిల్లా ఇన్ చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని కందుల హామీ ఇచ్చారు. నకిలీ మద్యం పేరుతో వైసిపి నాయకు లు గగ్గోలు పెట్టారని. చివరకు వైసీపీ నాయకులే మద్యం కుంభకోణంలో కూరుకుని పోవడంతో సర్దుకున్నారని కందుల ఎద్దేవ చేశారు. గత వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన మేలేమి లేదని, అటువంటి అరాచక పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు మరిచిపోలేరని కందుల చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయికి ఎంపికైన గిద్దలూరు నియోజకవర్గ విద్యార్థిని విద్యార్థులు.

**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 3**

రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గం లోని వివిధ మండలాల లో టాపర్స్ గా ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ , క్విజ్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి గిద్దలూరు మండల విద్యాశాఖధికారులు అశ్విని కుమార్, పోలా నాగభూషణ్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేశారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీలలోగిద్దలూరు జిల్లాపరిషత్ బాలికోన్నతపాఠశాల కు చెందిన ఎస్కే.నూరాని మొదటి స్థానం లో ని లబడగా,రెండవ స్థానం లో ఇదే పాఠశాల చెందిన ఎన్.రమ్యశ్రీ,తురిమెళ్ళ జిహెచ్ఎస్ కు చెందిన టి.జె దినేష్ నాయుడు రెండవ స్థానం లో నిలిచారు.ఇంకా యీ కార్యక్రమం లో రాచర్ల మండల విద్యాశాఖాధికారి వి.గిరిధర్ శర్మ,కోమరోలు మండల విద్యాశాఖాధికారి రత్నం, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎం .సిద్దేశ్వర శర్మ,పూసలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి,గిద్దలూరు జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు ఎల్.సగీర్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.కె నూర్ అబ్దుల్ ,కె.శారద,ఎస్.సుస్మిత, ఫిజికల్ డైరెక్టర్ జి.శోభన్ బాబు,ఉమాదేవి,రమేష్, ఎం.పిచ్చయ్య,తులసి రమణ, రాజానాయక్, పద్మ తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాలధారణ స్వాములకు భిక్షవసతి ఏర్పాటు

### అనంతచినమాలకొండయ్య కుటుంబ సభ్యులను అభినందించిన మాలధారణస్వాములు

**సి.ఎస్.పురం, పెన్ పవర్ నవంబర్ 3**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం నుండి పామూరు వెళ్లే రహదారి పక్కన ఉన్న అయ్యప్ప స్వామి పీఠంలో సోమవారం అయ్యప్ప స్వామి, శివ స్వామి, ఆంజనేయ స్వామి, భవాని, వెంకటేశ్వర స్వామి మాల ధారణ స్వాముల కోసం సీతారామపురం మండలంలోని దేవిశెట్టిపల్లి గ్రామానికి చెందిన అనంత చినమాలకొండయ్య లక్ష్మీదేవి దంపతుల కుమారుడు పవన్ కుమార్ తేజస్విని దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో భిక్షవసతి ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పీఠ నిర్వాహకులు పలువురు మాలధారణ స్వాములు భిక్ష దాత అనంత చినమాలకొండయ్య దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి వారి సేవా మనసును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# పోలీస్ గ్రీవెన్స్ కు 117 ఫిర్యాదులు





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 03**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్ష వర్ధన్ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల యొక్క వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి ఫిర్యాదుల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....**

పుల్లల చెరువు మండలానికి చెందిన ఒక వ్యక్తి తన ఇంటిని తనఖా పెట్టి ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ నుండి రూ.2,30,000/- రుణం తీసుకుని, ప్రతి నెలా రూ.7,228/- చొప్పున ఈఎంఐలను గత రెండు సంవత్సరాలుగా చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ, ఆ ఫైనాన్స్ కంపెనీ వారు చెల్లింపులకు సంబంధించిన ఎటువంటి రసీదులు ఇవ్వలేదని, ఇంకా బాకీ ఉందని బెదిరిస్తున్నారని పుల్లలు చెరువు మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. కొత్తపట్నం మండలానికి చెందిన ఒక వ్యక్తి తన అవసరాల నిమిత్తం ఒకరి వద్ద నుండి వడ్డీ లేకుండా 5 లక్షల రూపాయలు తీసుకుని, వాటి తాలూకు ఇంటి డాక్యుమెంట్లు ఇచ్చినట్లు తెలిపారు. డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పినా ఇంటి డాక్యుమెంట్స్ ఇవ్వటం లేదని, అదనంగా మరో ఒక 10 లక్షలు కట్టాలని చెబుతున్నట్లు ఫిర్యాదు ఇచ్చారు. చీటీ పాట పేరుతో తన వద్ద నుండి మార్కాపురమునకు చెందిన ఒక వ్యక్తి ఐదు లక్ష రూపాయల గల ఒక చీటి కట్టించుకొని, అవసరాల నిమిత్తం చీటి పాడుకోవటం జరిగిందని, డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని, మార్కాపురం టౌన్ కు చెందిన వ్యక్తి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఒంగోలు వన్ టౌన్ సీఐ వై.నాగరాజు, దర్శి సీఐ వై.రామారావు, మార్కాపురం సీఐ పి.సుబ్బారావు, కొండేపి సీఐ జి.సోమశేఖర్, సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 03**

కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సోమవారం తిరుమలలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ను కలసిన ఖాదర్ భాష



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 3**

శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఆళ్ళ అనిల్ కుమార్ ను బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష కలుసుకున్నారు. సోమవారం నాడు పొదిలికి విచ్చేసిన అనిల్ కుమార్ , కనిగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జి, ప్రముఖ న్యాయవాది వరి కు టి నాగరాజు లను మర్యాదపూర్వకంగా ఖాదర్ భాష కలిశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా అనిల్ కుమార్ ను ఖాదర్ భాష శాలువతో సత్క రించారు.

## ప్రజల ఆరోగ్యం మా ఆస్తి -అమ్మకానికి కాదు

### కోటి సంతకాల సేకరణ








పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 3

ప్రజల ఆరోగ్యం మా ఆస్తి అమ్మకానికి కాదు వైద్య విద్య పేద విద్యార్థుల హక్కు దానిని కాపాడటమే వైయస్సార్ సిపి లక్ష్యమని. మండల రైతు సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ గాలి శ్రీనివాసరెడ్డి.చిన్న దోర్నాల ఎంపీటీసీ చింతలచెరువు సుబ్బారెడ్డి పెద్ద బొమ్మలాపురం ఎంపీటీసీ కికూరి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరు. గంటవాని పల్లె. పెద్ద బొమ్మలాపురం. రామచంద్ర కోట. అసనాబాద్. చిన్న దోర్నాల గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి యర్రగొండపాలెం శాసనసభ్యులు పి.చంద్రశేఖర్ ఆదేశాల మేరకు నిర్వహించారు ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన వైద్య విప్లవం దేశానికే ఆదర్శమని అన్నారు. పేద విద్యార్థులు కూడా వైద్యుడు కావచ్చని నిరూపించిన నాయకత్వాన్ని కాపాడుతారు వైద్య విద్య ధనికుల పాదానికి పర

## దివ్యాంగులకు ఉచితంగా రెట్రో ఫిట్టడ్ త్రీ వీలర్ మోటార్ సైకిల్స్ అంద చేయనున్నట్లు తెలిపిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. స్వామి

**టంగుటూరు పెన్ పవర్ అక్టోబర్ 3**

దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని ,రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ మోటార్ సైకిల్స్ అందజేయనున్నట్లు వెలగపూడి సచివాలయంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రో పిట్టెడ్ త్రీ వీలర్ మోటార్ సైకిల్లు కూటమి ప్రభుత్వం అందజేయనున్నదని, అర్హులైన వారు 25. 11.2025 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెగ్యులర్ గ్రాడ్యూషన్, ఆపై ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మరియు కనీసం పదవ తరగతి పాసై స్వయం ఉపాధితో జీవించేవారు, 18 సం నుంచి 45 ఏళ్లలోపు వయసు ఉండి 70 శాతం అంగవైకల్యం కలిగిన వారు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు అర్హులని మంత్రి తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వివరించారు.



# గాలీ వార్తలు మానుకో తాటిపర్తి

### తాటిపర్తి దుష్ప్రచారమే తప్ప అభివృద్ధి ఒక్కటీ చేయలేదన్న టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్

### ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే.. గోవింద్ తీవ్ర విమర్శలు



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 3**

యర్రగొండపాలెం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రభుత్వం పై నిరాధార ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం మాత్రమే చేస్తున్నారని టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ తీవ్రంగా విమర్శించారు.సోమవారం పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడిన ఆయన,ప్రజలు నిన్ను 5200 ఓట్ల తేడాతో గెలిపించి అసెంబ్లీకి పంపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాల్సింది పోయి ప్రభుత్వం మీద అబద్దాల జల్లు కురిపించడం నీ పని అయిపోయింది అన్నారు.ప్రజల సమస్యలు పక్కన పెట్టి రాజకీయ దూషణలే లక్ష్యం ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలి గానీ, గాలి వార్తలు సృష్టించి రాజకీయ లాభాల కోసం పుకార్లు పుట్టించడం సరైంది కాదు. ఎన్నేళ్లుగా రైతులు తీగలేరు కాలువను చిన్న కండలేరు వరకు పొడిగించాలని పోరాడుతున్నారు. ఆ సమస్య నీ దృష్టికి రాలేదా..? అసెంబ్లీకి వెళ్లి చిన్నకండలేరు ప్రాజెక్టు గురించైనా ఒక్క మాట మాట్లాడావా? అంటూ గోవింద్ నిలదీశారు.ప్రజలు నిన్ను ఎన్నుకున్నది ప్రాంత అభివృద్ధి కోసం. కానీ నువ్వు అసెంబ్లీకి వెళ్లకుండా బయట మా నాయకుడు గురించి అపవాదాలు చేయడం నీ పని అయిపోయింది. నారా చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లపై నీ ఇష్టం వచ్చినట్టు వ్యక్తిగత దూషణలు చేయడం తప్పా నియోజకవర్గానికి ఎలాంటి మేలు జరగలేదు అని ఆయన మండిపడ్డారు.గతంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో నాలుగు సార్లు మీ పార్టీ ఎమ్మెల్యేలు గెలిచారని గుర్తు చేస్తూ పోట్ల గోవింద్ అన్నారు.మీరు ఐదేళ్లు అధికారంలో ఉన్నా ఒక్క గ్రామంలోనైనా తట్టమట్టి వేసారా? సిమెంట్ రోడ్డు వేశారా? ఒక సబ్‌స్టేషన్ కట్టించారా? మీ హయంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కూడా ఇవ్వలేకపోయారు.మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ గ్రామంలో సిమెంట్ రోడ్లు, చాపలమడుగు,యర్రగొండపాలెం రహదారి, చాపలమడుగు,చెన్నంపల్లి రహదారులు నిర్మించడం జరిగింది. రంగన్నపాలెం వద్ద 220 కేవీ విద్యుత్ కేంద్రాన్ని మీరు శంకుస్థాపన చేసి వదిలేస్తే, మా నాయకుడు ఎరిక్షన్ బాబు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలసి ఆ పనులు మళ్లీ ప్రారంభింపజేశారు. ఇదే మా ప్రభుత్వ దూరదృష్టి, మీ నిర్లక్ష్యం మధ్య తేడా అని ఆయన వివరించారు.తాటిపర్తి చంద్రశేఖర్ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే కాకుండా, కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ గోవింద్ అన్నారు.మా నాయకుడు ఎరిక్షన్ బాబు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంటే, నీకు అది అసహ్యం. అందుకే పుకార్లు, అవాకులు చావాకులు నీ ఆయుధాలుగా వాడుతున్నావు. నీకు దమ్ముంటే, నువ్వు చేసిన అభివృద్ధి పనులు ప్రజల ముందుంచు!మా నాయకుడిపై నీ ఇష్టం వచ్చినట్టు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోము. ప్రజల పక్షాన నిలబడి పనిచేయాలి, లేకపోతే మౌనంగా ఉంటే మంచిది అని పోట్ల గోవింద్ గట్టిగా హెచ్చరించారు.

## ప్రతి మనిషి నడిచే దైవం.. ప్రతి పులుగు ఎగిరే దైవం

### - ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎం వి ఎస్ శాస్త్రి

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 03**

ప్రతి ప్రాణిలో భగవత్సంబంధమైన దివ్యత్వం సాక్షాత్కరిస్తుందని భాగవత ప్రచార సేవాసమితి అధ్యక్షులు మాజేటి వెంకట సుబ్బయ్య శాస్త్రి పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో ఏర్పాటైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమంలో ఎం వి ఎస్ శాస్త్రి పాల్గొని అడుగడుగున గుడి ఉంది అనే అంశం పై ప్రసంగించారు. దేహమే దేవాలయమని అందులోని చైతన్య శక్తే దైవమని తెలిపారు. ప్రతి మనిషి నడిచే దైవమని ప్రతి పక్షి ఎగిరే దైవమని జీవమున్న ప్రతిదానిలో భగవంతుడు ఉన్నాడని గ్రహించి వాటిపట్ల దయతో గౌరవ భావంతో మెలగాలని వివక్ష చూపించడం హింసకు పాల్పడడం పాపహేతువులని వెల్లడించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ..విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ, మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి.. జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శివ సహస్రనామ పారాయణ.. విష్ణు




సహస్రనామ పారాయణ . భజన సంకీర్తనల ఆలాపన కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు భక్తులకు తీర్థప్రసాదాలను అంద చేశారు. కార్తీకమాస ప్రత్యేక ప్రవచన కార్యక్రమాలలో భాగంగా మంగళవారం సాయంత్రం ఏడు గంటలకు భాగవతము - భక్తి అనే అంశంపై ఎం వి ఎస్ శాస్త్రిచే ప్రసంగ కార్యక్రమం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు కోరారు.

## భైరవకోనను సందర్శించిన ఈవో గిరిరాజు నరసింహబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 3**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనలో కార్తీక మాసం సోమవారం సందర్భంగా ఆలయ అధికారుల సూచనలతో నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు సిబ్బందితో కలిసి సహాయ సహకారాలు అందించుటకు భైరవకోనను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన జలపాతం, ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భైరవకోన ఆలయ సిబ్బందికి సహాయ సహకారాలు అందించారు తరువాత ఆయన భైరవేశ్వర స్వామి, శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో భైరవకోన పవిత్రత మరింత ఉజ్వలంగా నిలుస్తుందని, భక్తులు ఆలయ నియమాలను పాటించాలని సూచించారు.

## కాలక్షేపం కోసమే కోటి సంతకాల సేకరణ

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 3,**

వైసిపి నాయకులు చేస్తున్న కోటి సంతకాల సేకరణ కేవలం వారి కాలక్షేపానికి మాత్రమేనని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం నాడు ఆయన పొదిలి పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నాయకుల పనితీరుపై మండిపడ్డారు. కోటి సంతకాల పేరుతో వైసీపీ నాయకులు ఆడుతున్నది పూర్తి నాటకమని కందుల కొట్టి పారేశారు. పొదిలి పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. గతంలో కంటే ప్రస్తుతం పొదిలిలో సాగర్ నీటి సరఫరా పరిస్థితి చాలా వరకు చక్కబడిందని కందుల చెప్పారు. అయినప్పటికీ పొదిలిలో పూర్తిస్థాయిలో సాగర్ నీటి సరఫరా జరిగేందుకు సమస్యను జిల్లా ఇన్ చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని కందుల హామీ ఇచ్చారు. నకిలీ మద్యం పేరుతో వైసిపి నాయకు లు గగ్గోలు పెట్టారని. చివరకు వైసీపీ నాయకులే మద్యం కుంభకోణంలో కూరుకుని పోవడంతో సర్దుకున్నారని కందుల ఎద్దేవ చేశారు. గత వైసిపి పాలనలో ప్రజలకు జరిగిన మేలేమి లేదని, అటువంటి అరాచక పాలనలో ప్రజలు పడ్డ ఇబ్బందులు మరిచిపోలేరని కందుల చెప్పారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ.1,77,447/-

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 3**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం 1,77,447 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.75,310/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.37,610/- లు, శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.47,495 లు, శ్రీ స్వామి వారి పంచామృత అభిషేకం నకు రూ.11,032 లు శ్రీ స్వామి వారికి శ్రీ పాద కానుకలు ద్వారా రూ.6,000 లు వచ్చినట్లు తెలిపారు.

# మధవ వాగు పై నిర్మించిన బ్రిడ్జికి ఇరువైపులా ప్రహరీ గోడలు పునరుద్ధరించాలి

## ప్రమాదాలను తలుచుకుంటూ ఆందోళన చెందుతున్న ప్రయాణికులు, వాహనదారులు.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 3**

కొమరోలు మండలం గోనెపల్లె బస్సు స్టేజి సమీపంలో గల మధవ వాగు పై నిర్మించిన బ్రిడ్జి కి ఇరువైపులా గల ప్రహరీ గోడలు కూలిపోవడంతో అమరావతి- కడప జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలను తలచుకుంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూర్పు కొండలపై కురిసిన భారీ వర్షాల నీటితో మధవ వాగు ఉధృతంగా ప్రవహిస్తూ అమరావతి- కడప రహదారి అడ్డంగా ప్రవహించి రెడ్డిచర్ల చెరువులో కలుస్తున్నది. దీనితో వాహన రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గతంలో గోనెపల్లె బస్ స్టేజికి సమీపంలో మధవ వాగు పై పొడవాటి బ్రిడ్జి నిర్మించారు. ఆ సందర్భంగా బ్రిడ్జికి ఇరువైపులా రెండు అడుగుల ఎత్తులో ప్రహరీ గోడలు కూడ నిర్మించారు. అయితే కాలక్రమేనా బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న ప్రహరీ గోడలు శిథిలావస్థగా మారి కూలిపోయాయి. ప్రహరీ గోడలు లేకపోవడంతో ఆ రోడ్డుపై ప్రయాణించే వాహనాలు ఏ కొద్దిగా అదుపుతప్పినా, వాహనాలు 20 అడుగుల లోతులో ఉన్న వాగులో పడిపోయే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బ్రిడ్జిపై ప్రహరీ గోడలు కూలిపోవడంతో కడప- అమరావతి రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు ప్రమాదాలను తలచుకుంటూ భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక బ్రిడ్జిపై గల రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీనితో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి




వాగులో పడిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, గతంలో కూడా ఒకటి రెండు సంఘటనలు కూడా జరిగాయని ప్రయాణికులు చెబుతున్నారు . కావున బ్రిడ్జిపై గల రోడ్డుపై ఏర్పడిన గుంటలను పూడ్చి



వేయాలని,బ్రిడ్జికి ఇరువైపులా కూలిపోయిన ప్రహరీ గోడలను పునరుద్ధరించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు ప్రయాణికులు ఆర్ అండ్ బి శాఖ అధికారులను కోరుతున్నారు.

# తిరుమలలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య దర్శనం





**చీరాల,పెన్ పవర్,నవంబర్ 03**

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య సోమవారం కుటుంబ సమేతంగా శ్రీ తిరుమలేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమారుడు మహేంద్రనాథ్ కుమార్తె పుట్టు వెంట్రుకల తీయడం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే కుటుంబాన్ని ఆలయ మర్యాదలతో ఆత్మీయంగా స్వాగతించి, శ్రీవారి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. తరువాత ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూః "మొంతా తుఫాన్ సమయంలో చీరాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా కాపాడినందుకు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. భగవంతుని ఆశీర్వాదంతో ప్రజలకు శాంతి, సుభిక్షం కలగాలని కోరుకుంటున్నాను," అన్నారు.

# ఆధ్యాత్మిక చింతత తోనే మానసిక ప్రశాంతత

## ఎమ్మెల్యే ముత్తుముల





**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 3**

ప్రతి మనిషి ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొలని , ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని , శాసన సభ్యులు ముత్తుముల అశోకరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పొలంరెడ్డి బాలకృష్ణారెడ్డి సౌజన్యంతో నియోజకవర్గ దేవాలయాల కమిటీ అధ్యక్షులు చేరెడ్డి ఎర్రా రెడ్డి సారథ్యంలో నిర్వహించిన మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోకరెడ్డి దంపతులు పాల్గొన్నారు. రుద్రాభిషేకం ఆసాంతం తిలకించారు. అనంతరం శివునికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రుద్రాభిషేకం నిర్వహిచిన సాధువులు ఎమ్మెల్యే దంపతులకు తీర్ధ ప్రాసదాలనొసంగి వేదాశీస్సులు అందజేశారు. ఈసందర్బంగా అశోకరెడ్డి మాట్లాడుతూ ఎన్నికష్టాలు ఎదురైనా పరమ శివనామస్మరణ చేస్తుంటే కష్టాలు తొలగుతాయని, కార్తీక మాసంలో శివ కేశవులను అర్చించటం మన సాంప్రదాయమన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతోందన్నారు. మనప్రవచం కార్తలు చాగంటి, గరికిపాటి ,లు కూడా ఇదే చెబుతన్నారని తెలిపారు. కార్తీక మాసంలో దీపాలను వెలిగించి శివనామ స్మరణ చేస్తూ శివుణ్ణి అభిషేకిస్తే మానసిక ఉల్లాసం చేకూరుతోందన్నారు. ప్రకాశం జిల్లాలో పశ్చిమాన గిద్దలూరులో ఇంతటి మహత్కార్యం నిర్వహించి న నిర్వాకులను అశోకరెడ్డి అభినఅందించారు. గుంటూరు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సాధు సంతులు మహా రుద్రాభిషేకం అద్భుతంగానిర్వహించారని , అభిషేకం , పరమ శివుని దర్శించుకోవటానికి రెండు కండ్లు చాలలేదన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయం

### బి. కృష్ణా రావు ఐపీఎస్



**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 03**

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారి బి.కృష్ణా రావు (ఐపీఎస్) పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర సమస్యలకు సంబంధించి మొత్తం 167 ఫిర్యాదులు అందాయన్నారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా పోలీసు అధికారి సూచించారు. దాచేపల్లి మండలం ఇరికేపల్లి గ్రామానికి చెందిన కర్ణా లక్ష్మీపార్వతి తన ఫిర్యాదులో 2016లో పెదవూర మండలం అత్తలూరు గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డిని వివాహం చేసుకున్న తర్వాత ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన కారణంగా భర్త ఇతర మహిళలతో అక్రమ సంబంధాలు కొనసాగిస్తూ మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేసినట్లు పేర్కొంన్నారు. తన అత్తమామలు నరసమ్మ, గోవిందరెడ్డి అతని చర్యలకు తోడ్పాటు అందించినట్లు తెలిపింది. ఆడపిల్లలు పుట్టిన కారణంగా మగ పిల్లవాడు కావాలనే ఉద్దేశంతో భర్త మరొక మహిళను రహస్యంగా వివాహం చేసుకున్నట్లు, తనను వేధించి, ఇంట్లో బంధించి విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలిపింది. చివరికి బాధితురాలు తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పోలీసుల ద్వారా న్యాయం చేయాలని విన్నవించింది అని చెప్పారు.

ఎడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామానికి చెందిన శరత్ చంద్ర ప్రసాద్ తన ఫిర్యాదులో పర్చూరు మండలం ఇనగల్లు గ్రామానికి చెందిన పోపూరి రాఘవ, పోపూరి హరీష్ లు మధ్యవర్తుల ద్వారా తన 26 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని పంట పండిన తర్వాత చెల్లించాల్సిన రూ. 2,33,000 రూపాయలు చెల్లించకుండా పంటను రాత్రికి రాత్రి దొంగిలించి అమ్ముకున్నారని తెలిపాడు. కౌలు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినందుకు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు.

చిలకలూరిపేట పట్టణానికి చెందిన ఓ ఫిర్యాదుదారు తన పేరుతో ఉన్న బ్యాంకు ఖాతా హోల్డ్ చేయబడిందని, ఖమ్మం వాణిజ్య పన్ను అధికారుల నుండి రూ.18,23,500 రూపాయలు చెల్లించమని నోటీసు అందిందని తెలిపాడు. తాను వ్యాపారం చేయకపోయినా, గుర్తు తెలియని వ్యక్తులు తన ఆధార్, పాన్ వివరాలు ఉపయోగించి వ్యాపార లైసెన్స్ తీసుకున్నారని, తన డబ్బులు బ్లాక్ అయ్యాయని చెప్పాడు. ఈ మోసానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారన్నారు. నకరికల్లు మండలం చేజర్ల గ్రామానికి చెందిన జొన్నలగడ్డ ఉదయ్ కిరణ్ తన ఫిర్యాదులో తాను ట్రాంజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగం కోసం రూ. 12,000 రూపాయలు చెల్లించినా, ల్యాప్టాప్ పంపించక మోసం చేసినట్లు తెలిపాడు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజల ఫిర్యాదులను నమోదు చేయడంలో పోలీసు సిబ్బంది సహకారం అందించారు.

# నాదెండ్ల రహదారిపై రోడ్డు ప్రమాదం..

## బియ్యం లారీ బోల్తా, ఒకరు మృతి, ఐదుగురికి తీవ్ర గాయాలు..




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 03 :**

నాదెండ్ల : మండల పరిధిలోని రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రేషన్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరు స్పాట్‌లోనే మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.సమాచారం అందుకున్న వెంటనే నాదెండ్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారిని వెంటనే స్థానికులు, పోలీసుల సహాయంతో చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలను నాదెండ్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోవిలంపాడులో కోటి సంతకాల సేకరణ

## *ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ చేసిన దుగ్గిరెడ్డి జయ రెడ్డి*

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 3**

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపుమేరకు మండలం వైయస్సార్ సిపి అధ్యక్షులు పాలుగుళ్ళ మల్లికార్జున్ రెడ్డి సూచనలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంను సోమవారం మండలంలోని కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలో శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వైయస్సార్సీపీ నాయకులు దుగ్గిరెడ్డి జయ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ అనే విషయాన్ని ప్రజలకు వివరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ తక్షణం ఉపస హరించుకోవాలని కోరారు ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ గోను సరస్వతి వెంకటేశ్వర్లు, రాచపూడి



దేవా, కామేపల్లి రాంబాబు, సోడా ఆదినారాయణ, భూమిరెడ్డి అంకిరెడ్డి, గోను వెంకటసుబ్బయ్య, కోలా గురు ప్రసాద్, రావుల గోవిందయ్య, దుగ్గిరెడ్డి రాము, మన్నెం బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాంతి ప్రదర్శన

**చీరాల, పెన్ పవర్, నవంబర్ 03**

శ్రీకాకుళం జిల్లాలోని కాశీ బుగ్గ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ప్రమాదంలో మరణించిన భక్తుల ఆత్మలకు శాంతి చేకూరాలని చీరాలలో మౌనం పాటించి, కొవ్వుతులు వెలిగించి సంఘీభావం తెలిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బాబు పాల్గొని, ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఘటనలు మరల జరగకూడదని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గానికి చెందిన వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరు కొవ్వుతులు వెలిగించి మౌనం పాటిస్తూ, దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు దేవుని ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.



# మొంథా తుఫాను ప్రభావిత రైతులకు ప్రభుత్వం తక్షణ సాయం చేయాలి: కరణం వెంకటేష్ బాబు



**చీరాల,పెన్ పవర్, నవంబర్ 03**

చీరాల మండల పరిధిలో మొంథా తుఫాను కారణంగా నీట మునిగిన పంట పొలాలను చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కరణం వెంకటేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొంథా తుఫాను వల్ల రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని, పంట పొలాలు పూర్తిగా నీటమునిగిపోయాయని తెలిపారు.రైతుల సమస్యలను గుర్తించి ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. అలాగే అగ్రికల్చర్ అధికారులు నిష్పక్షపాతంగా నష్టపోయిన పంటల వివరాలను సేకరించి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ దేశంలో ఉన్నా..ఎంత ఉన్నతస్థానానికి ఎదిగినా స్వగ్రామాన్ని, సొంత రాష్ట్రాన్ని ప్రేమించడం అభివృద్ధి చేయడం చాలా గొప్ప విషయం

### పదిమందికి మేలు చేయని, సమాజ హితానికి ఉపయోగపడని జీవితం.. వ్యక్తిత్వం ఎప్పటికీ అసంపూర్ణమే.

### హైదరాబాద్ లో స్థిరపడిన నాదెండ్ల గ్రామస్తుల కార్తీక మాస 6వ ఆత్మీయ సమావేశంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి.






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 03 :**
నాదెండ్ల : జీవితంలో ఎంత ఉన్నతస్థానానికి ఎదిగినా, జన్మనిచ్చిన తల్లిని.. పుట్టిన ఊరును ఎవరూ ఎప్పటికీ మర్చిపోరని, అలా సమాజానికి దూరంగా జీవించేవారు ఎన్నిఘనతలు సాధించినా అవన్నీ నిష్ప్రయోజనమేనని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. పదిమందికి మేలుచేయని, సమాజానికి ఉపయోగపడని వ్యక్తిత్వం. జీవితం ఎప్పటికీ అసంపూర్ణమేనని చెప్పారు. హైదరాబాద్ కూకట్ పల్లిలో జరిగిన నాదెండ్ల గ్రామస్తుల 6వ ఆత్మీయ సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. జంట నగరాల్లో స్థిరపడి, గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు.ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్న తీరుగా తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా.. ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా జన్మభూమిపై తమకున్న మమకారాని విడిపెట్టలేరని ప్రత్తిపాటి తెలిపారు. హైదరాబాద్ లో స్థిరపడి, వివిధ రంగాల్లో గొప్పగా స్థిరపడిన నాదెండ్ల గ్రామస్తుల పవిత్రమైన కార్తీక మాసాన గ్రామంలో సమావేశం కావడం అభినందించాల్సిన విషయమన్నారు. నాదెండ్ల గ్రామాన్ని రాష్ట్రంలో మేటిగా అభివృద్ధి చేయడంపై గ్రామస్తులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి, అందరూ ఏడాదిలో ఒక్కసారైనా సమావేశమై తమ గ్రామ..నియోజకవర్గ.. రాష్ట్ర ప్రగతికి తమవంతు చేయూత నందించాలని ప్రత్తిపాటి కోరారు. హైదరాబాద్ లో స్థిరపడిన గ్రామస్తులందరినీ ఒకచోటికి చేర్చి ప్రత్యేక ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసిన స్థానిక కమిటీ సభ్యుల్ని ప్రత్తిపాటి అభినందించారు. కుటుంబసభ్యులతో సహా సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ లో స్థిరపడిన నాదెండ్ల గ్రామ వాస్తవ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఘనంగా సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీ. వెంకటేశ్వరరావు, నల్లమోతు అమరేశ్వరరావు, కాట్రగడ్డ పరమేశ్వరరావు, నల్లమోతు కోటేశ్వరరావు, నల్లమోతు జయరాం, నాదెండ్ల గ్రామ కమిటీ సభ్యులు నల్లమోతు శివరాం ప్రసాద్, నల్లమోతు బాలమురళీ కృష్ణ, చేకూరి అమరేశ్వర్రావు, కాట్రగడ్డ పరమేశ్వరరావు, నల్లమోతు ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..

### కమిషనర్ పులి శ్రీనివాసులు...



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 03**
ఈ నెల 5న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్పెంటర్ల(మెషిన్ పై చెక్క పని చేసేవారు)కి జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్)పై జిల్లా పరిశ్రమల కేంద్రంలో అవగాహన సదస్సు జరుగుతుందని, నగరంలోని కార్పెంటర్లు వర్క్ షాప్ కి హాజరవ్వాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గత నెల 28 నిర్వహించాల్సిన వర్క్ షాప్ తుఫాన్ వలన వాయిదా వేయడం జరిగిందని, సదరు వర్క్ షాప్ ఈ నెల 5వ తేదీన జరుగుతుందన్నారు. వర్క్ షాప్ లో జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్) సర్టిఫికేషన్ పధకం, ఎంఎస్ఎంఈలకు లభించే ప్రయోజనాలు, జెడ్ రిజిస్ట్రేషన్, సర్టిఫికేషన్ కు దశల వారీ మార్గదర్శకాలు, వ్యాపార వృద్ధి, ప్రపంచ గుర్తింపు అంశాలపై స్కిల్ ఎక్స్ప్రెస్ ఆధ్వర్యంలో ఆయా రంగాల నిపుణులు అవగాహన కల్గిస్తారని పేర్కొన్నారు. కనుక నగరంలోని కార్పెంటర్లు అవగాహన సదస్సుకు హాజరై జీరో డిఫెక్ట్ జీరో ఎఫెక్ట్ (జెడ్) గూర్చి తెలుసుకొని తమ నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకోవాలని కోరారు.

## రాచకొండ లక్ష్మయ్య జన్మదిన వేడుకలు...తాటిపోయిన చిన్న బుజ్జి..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 03.**
తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తాటిపోయిన చిన్న బుజ్జి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల బీసీలకు ఏ సమస్య వచ్చిన సమర్థంగా మాట్లాడుతున్న నాయకుడు రాచకొండ లక్ష్మయ్య కి జన్మదిన వేడుకలు శ్రీనగర్ 7/7 లో ఘనంగా నిర్వహించము ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది, 51 వ డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి 51 డివిజన్ అధ్యక్షులు బొంతల సాయి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుంచి కష్టపడిన లక్ష్మయ్య అని ఎమ్మెల్యే నశిర్ అహ్మద్ అన్నారు కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మహంకాళి నరసింహారావు ప్రధానిగా డివిజన్ అధ్యక్షులు తాటిపోయిన చిన్న బుజ్జి మాజీ కార్పొరేటర్ గొల్ల ప్రభాకర్ 51 డివిజన్ అధ్యక్షులు బోంతల సాయి నగర కార్యదర్శి పొదిలి రమేష్ నేషనల్ ధోబి జాతీయ అధ్యక్షుడు అన్నవరపు నాగమల్లేశ్వరరావు పిఎస్ఆర్ ఇన్ఫ్రా బీ శ్రీనివాసరావు రాష్ట్ర కార్యదర్శి జాగర్లమూడి శ్రీనివాసరావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వేటపాలెం సముద్రతీరంలో భద్రతా చర్యలు బిగింపు

**వేటపాలెం, పెన్ పవర్, నవంబర్ 03**
వేటపాలెం మండలంలోని పలు గ్రామాల వద్ద తుపాను ప్రభావంతో సముద్రతీర ప్రాంతం తీవ్రంగా కోతకు గురైంది. ఈ కారణంగా కార్తీక మాసం స్నానాల కోసం సముద్రం వద్దకు భక్తులు వెళ్లకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. పర్యాటకులు, భక్తులు పోలీసు సిబ్బందికి సహకరించాలని వేటపాలెం ఎస్సై జనార్ధన్ కోరారు. సముద్రతీర ప్రాంతాల్లో ఎవరూ సమీపించకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారుల సూచనలను పాటించాలని ఎస్సై జనార్ధన్ సూచించారు.




# ఆటల పోటీలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

### - ఎస్ ఎస్ ఎల్ కాలేజీ కరస్పాండెంట్ సుబ్బరాయ గుప్త -క్రికెట్ విజేతలకు షీల్డ్ అందజేత





**పెన్ పవర్, నవంబర్ 3,సంతమాగులూరు**
ఆటల పోటీలలో గెలుపోటములు సహజమే నని వాటిని సమానంగా స్వీకరించాలని పల్నాడు జిల్లా నరసరావుపేట లోని ఎస్ ఎస్ ఎన్ కళాశాల కరస్పాండెంట్, శారదంబ జువెలర్స్ అధినేత నాగసరపు సుబ్బరాయ గుప్త అన్నారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా మండలంలోని పుట్ట వారి పాలెం గ్రామానికి చెందిన ప్రస్తుత సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్ కరస్పాండెంట్ సుబ్బరాయ గుప్త తో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన 19వ అండర్-12, 17 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను రసవత్తరంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ఫైనల్స్ కు సంతమాగులూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు, పుట్టావారిపాలెం సర్పంచ్ సన్నెబోయిన గురుయాదవ్, నాగసరపు సుబ్బరాయగుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. ప్రపంచంలో క్రికెట్ కు ఉన్నంత క్రేజ్ మరే క్రీడలకు లేదని, అందులోనూ పోటీతత్వం ఎక్కువగా ఉందన్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరికతో పాటు కఠోర సాధన అవసరమని క్రీడాకారులకు సూచించారు. అనంతరం విజేతలకు షీల్డ్ , ప్రశంసాపత్రాలను అందజేశారు.

# టిడిపి కార్యకర్తలకు ఏ కష్టం రానివ్వం.. ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 03**
తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే ఊపిరి అని, కార్యకర్తల కుటుంబాలకు ఏ చిన్న కష్టం వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వల్లూరి వారి తోటలో గురవయ్య అనే తెలుగుదేశం కార్యకర్త రోడ్డు ప్రమాదంలో మరణించటంతో ఆ కుటుంబానికి సోమవారం టీడీపీ సంక్షేమ నిధి కింద రూ.5 లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే నసీర్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ గురవయ్య భార్య ధనలక్ష్మికి ధైర్యం చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు. టీడీపీ స్థాపించినప్పటి నుంచి కార్యకర్తలే పార్టీకి సైనికులుగా పని చేశారని, వారి కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం మంచివిషయం అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురు నిలిచారని అన్నారు. వైసీపీ కుట్రలు, కుతంత్రాలు, అరాచకాలను తిప్పి కొట్టారని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నారని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధి రూ.2 లక్షలుగా ఉండేదని, సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తల కోసం రూ.5 లక్షలకు పెంచారని వివరించారు. బడుగు బలహీనవర్గాల పార్టీ తెలుగుదేశం అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ ముప్పావరపు భారతి, గోళ్ళ ప్రభాకర్, వంగర ఏడుకొండలు, సాయిబాబు బొంతలా, దినేష్ బత్తిని, నాయుడు మధు, కోటపాటి ప్రభాకర్, పొడలి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ సేవలలో ప్రతిభ చూపిన పేట తాసిల్దార్ షేక్ హుస్సేన్ ను సత్కరించిన కలెక్టర్



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 03 :**
చిలకలూరిపేట : మోంథా తుఫాన్ సమయంలో ప్రజలకు అత్యవసర సేవలను అందించిన అధికారులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు అభినందన సభ జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తుఫాన్ సమయంలో వేగంగా స్పందించి,పట్టుదలతో సేవలందించిన చిలకలూరిపేట ఎమ్మార్వో షేక్ మహమ్మద్ హుస్సేన్ను కలెక్టర్ కృతికా శుక్లా సత్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడంలో ప్రభుత్వ సిబ్బంది చూపిన చురుకుదనం ప్రశంసనీయమని తెలిపారు.భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ప్రజా సేవలను అందించాలని ఆమె సూచించారు.తుఫాన్ సమయంలో సమన్వయంతో పనిచేసిన అధికారులందరికీ ప్రశంసలు అందజేయడంతో పాటు,విపత్తు నిర్వహణలో చిలకలూరిపేట మండల యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని కలెక్టర్ అభినందించారు.

## కలెక్టర్ చే మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబుకు సన్మానం




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 03 :**
పట్టణాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన మోంథా తుఫాన్ సమయంలో ప్రజల భద్రతకై కీలకంగా పనిచేసిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబును కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయడం, వార్డులు మరియు కాలనీల్లో మునిసిపల్ సిబ్బందిని వేగంగా పనిచేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం, అవసరమైన సాయం – త్రాగునీరు, విద్యుత్, వైద్య సహాయం తదితరాలను సమయానికి అందించడంలో కమిషనర్ చూపిన కృషిని కలెక్టర్ ప్రశంసించారు. తుఫాన్ తర్వాత పట్టణంలో నీటి నిల్వలు తొలగించడం, మలినాల నివారణ, రోడ్ల పరిశుభ్రత,చెత్త మోటర్ల ద్వారా డ్రైనేజ్ వ్యవస్థను సాధారణ స్థితికి తేవడం వంటి చర్యలను శ్రీహరి బాబు వ్యక్తిగతంగా పర్యవేక్షించినట్లు అధికారులు తెలిపారు.ఈ చొరవ వలన చిలకలూరిపేట నగరంలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నివారించగలిగామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కృతిక శుక్లా పి. శ్రీహరి బాబుకు ప్రశంసాపత్రం అందజేసి, భవిష్యత్తులో కూడా పట్టణ అభివృద్ధికి మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

# మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన దుర్మార్గం







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచన చేయడం దుర్మార్గమని వైకాపా నాయకులు అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ కోటి సంతకాల సేకరణ, గ్రామ కమిటీల ఏర్పాటు గురించి కార్యక్రమం ఓగూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు.రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో సోమవారం కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో ఉదయం గ్రామంలోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ను ప్రారంభించి వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు ఈదర రమేష్ బాబు, జిల్లా జనరల్ సెక్రెటరీ, మాజీ ఏఎంసీ చైర్మన్ తోకల కొండయ్య , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చీమల వెంకటరాజా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దగ్గు మాటి కోటయ్య, మండల రైతు విభాగం అధ్యక్షులు గోగినేని రామాంజనేయులు, జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డంరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా అధ్యక్షులు పులిచెర్ల పవన్ కుమార్ రెడ్డి, మండల యూత్ విభాగం వైస్ ప్రెసిడెంట్ బొల్లిబోయిన వేణు, పలుకూరు గ్రామం సోషల్ మీడియా ప్రెసిడెంట్ కొండూరి సుమన్ రెడ్డి ఓగూరు గ్రామ సీనియర్ నాయకులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి, చల్లా శ్రీను, కత్తినేని రామిరెడ్డి, కిష్టపాటి ప్రభాకర్ రెడ్డి, వైదెల మల్లికార్జున రెడ్డి, కత్తినేని కృష్ణారెడ్డి, బాపట్ల చంద్రశేఖర్, సూరం శ్రీనివాసరెడ్డి, అల్లం బల్లయ్య, మెడబలిమి వెంకటేష్, కరేటి కోటేశ్వరరావు, గొర్రె మచ్చు వెంకట్రావు, దగ్గుబాటి నాగరాజు, పల్లె వెంకట్రావు, దన్యాసి శివయ్య, కుందూరు ప్రకాశ్రెడ్డి, తోట కృష్ణారావు ఓగూరు ప్రజలు తదితరులు పాల్గొని కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రవితేజకు ఆర్థిక సహాయం





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో కందుకూరు కు చెందిన తోకల.రవి తేజ ఇటీవలి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంధర్భంగా సహాయ స్ఫూర్తితో పలువురు దాతలు రూ.40,000 సహాయం అందించారు. స్కంధపురి సేవా సమితి తరుపున రూ.10,000 మొత్తం రూ.50,000ఒంగోలు లోని సంఘమిత్ర హాస్పిటల్ లో వారి కుటుంబ సభ్యులను స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి మౌనిక కలిసి పరామర్శించి ఈ సహాయ నగదు ను అందజేశారు.

# భారత మహిళల క్రికెట్ జట్టును అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి




**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3**

భారత మహిళల క్రికెట్ జట్టు ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా నిలవడం దేశానికే గర్వకారణం అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ అపూర్వ విజయం భారత క్రీడా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం అని అన్నారు. ప్రపంచ కప్ టైటిల్‌ను తొలిసారిగా కైవసం చేసుకున్న మన మహిళా యోధులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం కేవలం ఒక ట్రోఫీ మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది మంది బాలికలకు, యువతులకు అపారమైన స్ఫూర్తి అని అన్నారు. టోర్నమెంట్ ఆసాంతం జట్టు ప్రదర్శించిన అద్భుతమైన నైపుణ్యం, పోరాట పటిమ, మరియు స్థిరత్వం అభినందనీయం అని అన్నారు. సమష్టి కృషి ప్రతి క్రీడాకారిణి అద్భుతమైన సమన్వయంతో, జట్టు స్ఫూర్తితో ఆడి, కష్ట సమయాల్లో కూడా విజయాన్ని సాధించింది అని అన్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ యొక్క ధైర్యవంతమైన, స్ఫూర్తిదాయకమైన నాయకత్వం జట్టును విజయపథంలో నడిపించింది అని అన్నారు. ముఖ్యంగా సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై రికార్డు ఛేదన, ఫైనల్‌లో ప్రదర్శించిన పట్టుదల ప్రశంసనీయం అని అన్నారు. ఈ చారిత్రక విజయం భారత క్రీడా రంగంలో మహిళల శక్తిని, ప్రతిభను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. దేశం మొత్తం మీ ప్రతిభకు సెల్యూట్ చేస్తోంది అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

# భైరవకోనలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తోడేటి గోపి



**కందుకూరు, పెన్ పవర్ నవంబర్ 3**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనను కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం ప్రకాశం జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటి గోపి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు శ్రీనివాస్ వర్మ సందర్శించారు. కార్తీక మాసం పవిత్ర సందర్భంగా జలపాతమును సందర్శించి, దుర్గభ ర్గులేశ్వర స్వామి శ్రీ త్రిముఖ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శివలింగాలను దర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భైరవకోన దేవస్థానం ఆధ్యాత్మిక శోభ అపురూపమని తెలిపారు. ప్రతి భక్తుడు జీవితంలో ఒకసారి అయినా ఈ పవిత్ర క్షేత్రాన్ని సందర్శించాలని కోరారు.

## కందుకూరును ప్రకాశం లో కలపాలని

# వైకాపా వినతిపత్రం అందజేత





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 3:**

కందుకూరు నియోజకవర్గంను మునుపటి మాదిరిగానే ప్రకాశం జిల్లాలో కలపాలనే నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను వినతి పత్రం ద్వారా తెలియజేస్తున్నాము అని వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ ను కలిసి కందుకూరు నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు ఉన్నందున శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉంచాలనా? ప్రకాశంలో కలపాలనా? అనే చర్చ జరుగుతున్నట్లు ప్రముఖ దినపత్రికలో పెద్ద ఎత్తున వార్త వచ్చినది. దీనివలన నియోజకవర్గంలోని ప్రజలకు పలు అనుమానాలు తలెత్తుతున్నాయి అని నెల్లూరు జిల్లాలోనే కందుకూరు నియోజకవర్గాన్ని ఉంచుటవలన నియోజకవర్గ ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు. జిల్లా కేంద్రం నియోజకవర్గానికి అత్యంత సమీపంగా ఉండటం వలన రెవెన్యూ, పోలీసు,లీగల్ తదితర పనులకు ప్రజలకు సులభతరంగా అందుబాటులో ఉండునని తెలియ జేస్తున్నాము అని తెలిపారు. కందుకూరు నియోజకవర్గ ప్రజల బలమైన ఆకాంక్షను శ్రీయుతప్రభుత్వం వారి దృష్టికి తీసుకువెళ్లి గత మాదిరిగానే ప్రకాశం జిల్లాలోనే కందుకూరుని కలిపి ప్రజలకు మేలు చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు వెనువంటనే కందుకూరు నియోజకవర్గంను ప్రకాశంలో కలపాలని అన్నారు. అప్పటి స్థానిక వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మానుగుంట మహీదర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు అందరూ ప్రకాశం జిల్లాలోని కందుకూరు ను ఉంచాలని రాతపూర్వకంగా కలెక్టర్కు వినతిపత్రం కూడా ఇచ్చారు. ఇప్పుడు అదే బలమైన కోరికతో నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ వినతి పత్రం అందిస్తున్నాము అని అన్నారు .వినతి పత్రం అందించిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ సహాయ కార్యదర్శి గణేషం.గంగిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల అధ్యక్షులు ఈదర రమేష్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీమల వెంకటరాజా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని గోపి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుమాటి. కోటయ్య, సీనియర్ నాయకులు ఉప్పుటూరు నాగేశ్వరరావు, డాక్టర్ బద్దిపూడి జయరావు, అప్పనబోయిన రాజేష్, షేక్ మహబూబ్ బాషా, జిల్లెలమూడి.కోటేశ్వరరావు, కానాల శివప్రసాద్, షేక్ సుల్తాన్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్ మోహన్ రెడ్డి, గోగినేని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందను సన్మానించిన ఎస్సీ నాయకులు



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 3**

టీడీపీ మండల కన్వీనర్‌గా ఇటీవలే ఎన్నికైన పొట్ల గోవిందును పుల్లల చెరువు మండలంలోని ఎస్సీ నాయకులునాయుడుపాలెం ఎంపీటీసీ పెద్దింటి వెంగయ్య, టీడీపీ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కేసనపల్లి బక్కయ్య, పుల్లల చెరువు ప్రధాన కార్యదర్శి బడిపాటి టైటాన్, నందిగాం మరియబాబు ఘనంగా సన్మానించారు. పుల్లల చెరువు ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పరిచయ వేదికలో ఎస్సీ నాయకులు కన్వీనర్ గోవిందుతో సమావేశమై పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పోట్ల గోవిందు మాట్లాడుతూ మండలంలోని టీడీపీకి చెందిన ఎస్సీ నాయకులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తానూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు.

తాను ఎల్లప్పుడూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఎప్పుడు కావాలన్నా కలుసుకోవచ్చని గోవింద స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పార్టీకి చెందిన ఎస్సీ కార్యకర్తలను భాగస్వాములను చేయాలని కూడా ఆయన కోరారు.కార్యక్రమం అనంతరం వన్డే క్రికెట్‌లో భారత్ విజయం సాధించి ప్రపంచకప్‌ను గెలుచుకున్న సందర్భంగా ఎస్సీ నాయకులు మిఠాయిలు పంచి భోజన వసతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలను ఆదుకోండి



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 3**

మొంథా తుఫాన్ ప్రభావంతో గిరిజన చెంచు గూడెముల్లో పంటలు, ఇళ్లకు నష్టం కలిగిందని చెంచు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని చెంచు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జ అంకారావు ఐటిడిఏ పీవో కె. వెంకట శివప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.తుఫాన్ కారణంగా చెంచు గూడెముల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల పంట పొలాలు, ఇళ్లన్నీ నీటమునిగి నష్టపోయాయని తెలిపారు. ఈ పరిస్థితిని ప్రభుత్వ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తగిన సహాయం అందించాలని కోరారు.వినతిపత్రం స్వీకరించిన ఐటిడిఏ పీవో వెంకట శివప్రసాద్ ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## ప్రకాశంలో వారం రోజుల

# పిసిబి డిజైన్, ఫాబ్రికేషన్ వర్క్‌షాప్






**కందుకూరు పెన్ పవర్,నవంబర్3**

సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి విద్యార్థుల్లో క్రియేటివ్ ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో వారం రోజులపాటు పి.సి.బి డిజైన్ అండ్ ఫాబ్రికేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఈ.సి.ఈ ఈ.ఈ.ఈ రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల రూపకల్పన, తయారీ పద్ధతులు, సర్క్యూట్ అనాలిసిస్ వంటి అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. ఏపీఎస్ఎస్ డిసి ఇన్‌స్ట్రక్టర్ రుబీనా కళాశాల వర్క్ షాప్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆవిష్కరణాత్మక సర్క్యూట్‌లు రూపొందించి ప్రాక్టికల్ నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెమినార్ హాల్లో జరిగిన వాలెడిక్టరీ కార్యక్రమంలో కళాశాల కారెస్పాండెంట్ డా. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో కోర్ బ్రాంచ్ విద్యార్థులకు దేశవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తున్నాయని, విద్యార్థులు ఆ అవకాశాలకు సన్నద్ధమయ్యేలా చేయడమే ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి సాంకేతిక కార్యక్రమాలు ప్రకాశం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెస్తూ వారిని ఇండస్ట్రీ రెడీగా తీర్చిదిద్దుతాయని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలతో పి.సి.బి లు రూపొందించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించుకోవడంతో పాటు దేశాభివృద్ధికి కూడా తోడ్పడాలని సూచించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా ప్రాక్టికల్ అనుభవం పెరిగి రియల్ టైమ్ సర్క్యూట్ డిజైనింగ్‌పై విశ్వాసం పెరిగిందని, ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి విభాగాధిపతులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా డా. విజయ్ శ్రీనివాస్ డా. రవి కుమార్ కలిసి ఇన్‌స్ట్రక్టర్ రుబీనాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ హెడ్ డా. గద్దె సురేష్, ఈ.ఈ.ఈ. హెడ్ డా. మీరా షరీఫ్, మస్తాన్ వలి, రామకోటేశ్వరరావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఎవరూ నిరుత్సాహపడద్దు

## పార్టీ పదవుల్లో అందరికీ అవకాశం కల్పిస్తాం





**దొరవారి సత్రం, పెన్ పవర్, నవంబర్ 3**

కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుంది. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేసిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు దొరవారి సత్రం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన నెల బల్లి పి ఎ సి ఎస్ చైర్మన్ ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, డైరెక్టర్స్ సంచి విజయ్ కుమార్, మల్లేపల్లి. సుబ్రహ్మణ్యంల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపుగా అన్ని మండలాల్లోని నాయకులకు నామినేటెడ్ పోస్టులు కేటాయించడం జరిగినది అన్నారు. మిగిలిన నాయకులకు కూడా పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని, నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని సూచించారు. ఎంపికైన సొసైటీ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, మండల పరిధిలోని అన్నదాతలకు అవసరమైన సేవలు అందించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని తెలియజేశారు. అనంతరం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన నేను, నాతోటి నడిచిన నాయకులు ఎప్పుడు గుర్తుంటారు అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలైనా ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో అన్ని స్థానాలను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే విజయం సాధించేందుకు పార్టీ నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎంపికైన నెల బల్లి సొసైటీ ప్రెసిడెంట్, ముప్పాళ్ళ శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లు విజయ్ కుమార్,, సుబ్రహ్మణ్యంలతో ప్రమాణ చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఎమ్మెల్యే విజయ శ్రీ, నెలవల సుబ్రహ్మణ్యం లతోపాటు చైర్మన్ శ్రీహరి రెడ్డి, డైరెక్టర్లకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, కార్యదర్శి మనోహర్ రెడ్డి, చెంగాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్ల రెడ్డి, తిరుపతి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, సూళ్లూరుపేట పిఎసిఎస్ ప్రెసిడెంట్ కిషోర్, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎంపీజే శ్రీకాళహస్తి పట్టణ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక..





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 3 :**

శ్రీకాళహస్తి. బహదూర్ పేట మజ్జిదే మహమ్మదీయ లో మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీజే రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి అబ్దుల్ రజాక్. షేక్ సలీం భాష ఆదేశాల ప్రకారం. ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ మరియు జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షులు మహమ్మద్ చేతుల మీదుగా. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు. అబ్దుల్ నాసిర్. కార్యదర్శి లాల్ బాషా. కోశాధికారి అక్బర్. సభ్యులు. దావూద్. చాంద్ బాషా. కరిముల్లా ఖాన్. ముజంమిల్ ఖురేషి వారికి నియామక పత్రం అందించడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతూ. న్యాయం శాంతి కోసం ప్రజా సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్యల పై అధికారులకు వారిది గా ఉండి సమస్య పరిష్కరించడానికి తమ వంతు ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కడప జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి. పట్టణ జేఐహెచ్ అధ్యక్షులు మహమ్మద్. సభ్యులు ఎస్పి ముక్తియర్. పరాన్. రఫీ. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 3**

కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా సాయంత్రం ప్రదోష కాలమందు శ్రీ స్వామివారి అధికార రాతి నందీశ్వరునికి ఆలయ అర్చకులు వేద పండితుల మంత్రాచ్ఛారణతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఏకాదశ ద్రవ్యాలతో ప్రత్యేక పుష్పాలంకరణతో ప్రదోషకాల వృషభార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేక కార్యక్రమాన్ని తిలకించారు. గూడూరు వాస్తవ్యులు శ్రీ జిల్లా చంద్రశేఖర్ శ్రీమతి సుహాసిని దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పాలక మండలి సభ్యులు భక్తులకు దర్శన క్యూలైన్లు, ఉచిత ప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పాలక మండలి సభ్యులు శ్రీ మతి పొన్నత్తూరు సుమలత శ్రీమతి జొన్నలగడ్డ వరలక్ష్మి శ్రీమతి పాలూరు చాముండేశ్వరి శ్రీ ముంగర సుధాకర్ గారు, శ్రీమతి రామాయణం సుధారాణి గారు, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పాలాభిషేకములు అమ్మవారికి నవావరణ పూజలు జరిపించారు. సాయంత్రం చిన్న వెండి నంది వాహనం పై శ్రీ స్వామి వారు పల్లకి సేవ ప్రాకారోత్సవం లో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్ మరియు ధర్మకర్త మండల సభ్యులు అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.

## నారా రోహిత్ దంపతులను ఘనంగా సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,నవంబర్ 3 :**

శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేసిన నారా రోహిత్ , దంపతులను దర్శనం ఏర్పాట్లు కల్పించి అనంతరం నారా రోహిత్, దంపతులను ఘనంగా సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాసారం రమేష్,బాలాజీ రెడ్డి, నెమల్లూరు బుజ్జి ,మునిరాజా యాదవ్,ఖాదర్,శివారెడ్డి,మరియు తదితరులు పాల్గొన్నారు.





## తిరుపతి జిల్లా ఏపీఎస్ ఆర్టీసీ నూతన వైద్యశాల భవన సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి





**తిరుపతి/పెన్ పవర్ /నవంబర్ 03**

తుడా చైర్మన్, తితిదే ఎక్స్ అఫిషియో మెంబర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు తిరుపతి లో నూతనంగా నిర్మించిన ఏపీఎస్ ఆర్టీసీ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వంచే నిర్మించిన నూతన వైద్యశాల భవన సముదాయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి,ఆర్టీసీ చైర్మన్ కొనగళ్ళ నారాయణ రావు,ఆర్టీసీ ఎండీ సిహెచ్ ద్వారకా తిరుమలరావు, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గార్ల కలిసి పాల్గొన్నారు. నూతన వైద్యశాలలో పేషెంట్ వార్డును తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారితో ప్రారంభం చేయించిన మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి గారు ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళలకోసం ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది అని వక్తలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ, బ్యూటిఫికేషన్, మరియు యాదవ కార్పొరేషన్ చైర్మన్లు, ఆర్టీసీ వైస్ చైర్మన్, కడప,తిరుపతి ఆర్టీసీ జోనల్ చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకులు,ఉద్యోగులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కోటి సంతకాలతో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

### -మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 3**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు.సోమవారం ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి నాయుడుపేట మున్సిపాలిటీ లోని 19,20 వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసీపీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ ఛైర్పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పలువురు కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు "చెకుముఖి సైన్స్ సంభరాలు"

## పట్టణ, మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్.

**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) నవంబర్ 3**

నేడు పట్టణ మరియు మండల స్థాయి చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి పట్టణం మరియు మండలం లోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ నేడు జరుగబోవు పట్టణ,మండల స్థాయి చెకుముఖి సైన్స్ సంబరాలకు సహకరించాలని కోరారు. కావలి పట్టణం, మండల పాఠశాలల లోని 8, 9, 10 తరగతులలోని విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక నిర్వహకులు పంపించిన చెకుముకి సైన్స్ ప్రశ్నపత్రాలతో పరీక్ష నిర్వహించి,



తరగతికి ఒక విద్యార్థి చొప్పున 8, 9, 10 వ తరగతి నుండి ప్రతిభ కలిగిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి నేడు జరుగబోవు కావలి పట్టణ/మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలకు పంపవలసిందిగా కోరారు. పట్టణ, మండల స్థాయి చెకుముఖి సైన్స్ పోటీ పరీక్ష కావలి పట్టణంలోని పాతూరు శివాలయం దగ్గరవున్న జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నందు ఉదయం:9.00 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపు 40 పాఠశాలలు పాల్గొంటాయాని తెలియజేశారు. ఖచ్చితముగా ఉదయం 9.00 గంటలనుండి 9.30 గంటల వరకు పాఠశాలల రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,3:**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం అధ్యక్షులు శాలి దాదా గాంధీ ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు సూచనలతో, తిరుపతి జిల్లా మైనారిటీ అధ్యక్షులు షేక్ నాయకుల ఫయాజ్ ఆధ్వర్యంలో గూడూరులో సోమవారం "ఓటు చోర్" కార్యక్రమం సందర్భంగా సంతకాల సేకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద పాల్గొన్నారు.షేక్ నాయకుల ఫయాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, ప్రజల ఓటు హక్కు పరిరక్షణకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.

# ప్రగతి సేవాసంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**గూడూరు, పెన్ పవర్,నవంబర్,3**

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారంఓం సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు ఆంజనేయులు,మాధురి దంపతుల కుమారుడు మోక్షిత్ కార్తికేయ జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ,"చిన్న వయస్సు నుండే పిల్లల్లో సేవా భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ప్రేరణాత్మకం. మోక్షిత్ కార్తికేయ తల్లిదండ్రులు చూపిన స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలవాలి" అని అన్నారు. కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు వాకాటి రామ్మోహన్‌రావు, వాచ్ షాప్ రాము, కె.ఆర్.ఎం., పోతిరెడ్డి పెంచలయ్య, గోల్డ్ మల్లికార్జున, ఎగిరెడ్డి విజయ్ వెంకట్రావు, కృష్ణారెడ్డి, నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్లో మండల స్థాయి పోటీలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ డి.ఇ.ఓ**



**కావలి :పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) నవంబర్ 3**


నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సంబంధించి కావలి పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్లో సోమవారం మండల స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ హరిప్రసాద్, తో పాటు మండల విద్యాశాఖ అధికారులు బండి గోవిందయ్య , సిహెచ్ వెంకటసుబ్బయ్య, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో జరుగు కాంపిటీషన్ పోటీలకు సంబంధించి ఈరోజు జెడ్పి బాయ్స్ హై స్కూల్ లో మండల స్థాయి కాంపిటీషన్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీలలో భాగంగా వ్యాసరచన, క్విజ్ , స్పీచెస్, పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన ఒకటి, రెండు, మూడు,విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింద న్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారిని నియోజకవర్గ స్థాయిలో జరిగే కాంపిటేషన్ పోటీలకు పంపడం జరుగుతుందని తెలిపారు.

## ఏఎంసీ తనిఖీ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట, పెన్ పవర్,నవంబర్ 3**

నాయుడుపేట అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ పరిధిలో పెళ్లకూరు మండలం చిల్లకూరు వద్ద తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ఏఎంసీ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.నాయుడుపేట ఏఎంసి ఆదాయ మార్గాలను పెంచేందుకు కొత్తగా తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం ఆయన నాయుడుపేట మండలంలోని పండ్లూరు జాతీయ రహదారి పక్కన ఉన్న ఏఎంసీ తనిఖీ కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం చిల్లకూరు వద్ద తనిఖీ కేంద్రానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.





# "మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక"







**తిరుపతి/పెన్ పవర్/నవంబర్ 3**

తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వయంగా విని, అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలపై ఎస్పీ గారు ప్రత్యక్షంగా విచారణ జరిపి, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ చట్టపరమైన పరిష్కారం తక్షణం అందించాలనీ, ఫిర్యాదుల పరిష్కారంలో ఏ ఆలస్యం చేయరాదని స్పష్టంగా ఆదేశించారు. నడవలేని స్థితిలో వచ్చిన వారు, దివ్యాంగులు వ్యక్తిగతంగా హాజరు కావడం కష్టమైన సందర్భాల్లో ః ఎస్పీ గారు స్వయంగా వారి వద్దకు వెళ్లి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ "ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలను గౌరవంగా విని, బాధ్యతతో పరిష్కరించాలి. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి ఆలస్యం జరగకూడదు," అని అన్నారు. అలాగే జిల్లా కార్యాలయానికి రాలేని ప్రజలు తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ లేదా సబ్‌డివిజన్ కార్యాలయాల ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చని, ఆ ఫిర్యాదులు కూడా "మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక"లో భాగంగా పరిగణించి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్పీ గారు సంబంధిత అధికారులకు "చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి" అని ఆదేశించారు. ఈ రోజు కార్యక్రమంలో మొత్తం 123 ఫిర్యాదులు స్వీకరించబడగా, వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి, సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు (శాంతి భద్రతలు) శ్రీ రవిమనోహరచారి, ఐ. రామకృష్ణ (తిరుమల), సీఐలు మరియు ఇతర పోలీసులు పాల్గొన్నారు.

# కంటి చూపులేని కళ్ళకు వెలుగు రేఖ విపిఆర్ నేత్ర..



**నెల్లూరు: పెన్ పవర్ నవంబర్ 3**

చూపు సన్నగిల్లిన బ్రతుకుల్లో ఆశలు చిగురించిన వేళ.. కళ్ళున్నా చూడలేని జీవితాల్లో వెలుగులు నిండిన వేళ.. ప్రజాకాంక్షను మోస్తూ వారి ఆకాంక్షలు నెరవేరుస్తూ కదిలిచ్చిందో రథం. బడుగు జీవులకు నేనున్నానంటూ చూపించిందో పథం. పేదల పెన్నిధిగా, అభాగ్యులకు అండగా.. నిరంతర శ్రామికుడిగా.. సేవకు నిలువెత్తు రూపంగా నిలిచే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. తన అమృత హస్తాలతో ప్రారంభించిన విపిఆర్ నేత్ర యాత్ర ఎంతోమందికి చూపునిచ్చేందుకు, దారి చూపేందుకు సిద్ధమైంది. అఖండ ప్రజాశీసుల మధ్య రామాపురం గ్రామంలో వేడుకగా ప్రారంభమైంది. నీరింకిన కళ్ళకు కంటి వెలుగై.. బరువెక్కిన గుండెలకు ఆపద్బాంధవుడై.. ప్రజా సేవలో మేరు పర్వతమైన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ .విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి గ్రామస్తులు, నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన విపిఆర్ నేత్ర బస్సును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటిచూపు సరిగా లేని పలువురికి వైద్య సిబ్బంది కంటి పరీక్షలు చేసి అక్కడికక్కడే కంటి అద్దాలు అందజేశారు. వందలాదిమంది వృద్ధులు, మహిళలు, పెద్దవారు కంటి పరీక్షలు చేయించుకుని , ఇన్నాళ్లకు తమ చూపు స్పష్టంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మురిసిపోయారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన ప్రసంగాన్ని అందించారు. తనను కలిసిన ఒక వృద్ధుడి అవస్థ నుంచి పుట్టిన కార్యక్రమమే విపిఆర్ నేత్ర అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలపై అవగాహన లేక ఎంతో మంది తమ చూపును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ తరఫున ఇప్పటికే గ్రామస్థులకు తాగడానికి నీరు, దివ్యాంగులు ఆత్మ ధైర్యంతో బతికేందుకు ట్రై సైకిల్స్, పేద పిల్లలు చదువుకునేందుకు విపిఆర్ విద్య వంటివి ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజలకు ఇంకా ఏదో చేయాలన్న తపన నుంచి విపిఆర్ నేత్ర కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. మానవ శరీరంలో కళ్ళు అతి ముఖ్యమైనవని, కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమేనన్నారు. అంతటి ముఖ్యమైన నేత్రాలతో ఈ అందమైన ప్రపంచాన్ని చూపించేందుకు విపిఆర్ నేత్ర తోడు ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను తన సొంత బిడ్డలుగా చూసుకుంటున్నారని, ప్రతి నియోజకవర్గంలో 5 నుంచి 6 కోట్ల వరకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని జిల్లా వ్యాప్తంగా విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. అందులో భాగంగా తనకు ఎంతో ఇష్టమైన ఉదయగిరి ప్రాంతం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఉదయగిరి ప్రాంతమన్నా, ఇక్కడి ప్రజలన్నా తనకు ఎంతో అభిమానమని ఆయన చెప్పారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మద్దతు లేకపోతే ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ప్రారంభించలేమన్నారు. అలాగే తనతో గత 2 నెలలుగా ప్రయాణం చేస్తున్న డాక్టర్ కృష్ణ ప్రసాద్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. స్థానిక నాయకుల మద్దతు ఈ కార్యక్రమ విజయవంతంలో ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తనకు తమ్ముడి లాంటి వారని, నిరంతరం ప్రజల గురించి ఆలోచిస్తూ పనిచేస్తున్నారన్నారు. ఆయనతో కలిసి ఈ కార్యక్రమాన్ని లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ విపిఆర్ నేత్రలో భాగస్వాములు కావాలని కోరారు. ఉదయగిరి ప్రజల ఆకాంక్ష అయిన సోమశిల హైలెవెల్ కెనాల్ పూర్తి, వెలుగొండ ప్రాజెక్టు నుంచి నీటిని తెచ్చే బాధ్యతను తాము తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఉదయగిరి ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పి ఛైర్మన్ చెంచలబాబు బాబు యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు నాగేంద్ర, స్థానిక నాయకులు చంద్ర మధుసూదన రావు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాదిపాకల గోపీనాథ్‌ను సన్మానించిన పూర్వ విద్యార్థులు.







**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 3 :**

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిశ్వర స్వామి వారి పాలకమండలి సభ్యులు గాదిపాకల గోపినాథ్ఎన్నికైన సందర్భంగా ఆర్ పి బి ఎస్.జడ్పీ హైస్కూల్ లో1987-88 సంవత్సరం లోపదో వ తరగతిచదివిన (%జూ%).సెక్షన్ బ్యాచ్ తోటి విద్యార్థులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. తమలో ఒకటిగా చదువుకున్న గోపీనాథ్ కు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా ఎన్నికవ్వడం సంతోషంగా వ్యక్తం చేశారు. సుమారు 37 సంవత్సరాలు తర్వాత మళ్లీ అందరం మేము చదివిన స్కూల్లోనే ఒక్క దగ్గర కలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యుడు గోపినాథ్ మాట్లాడుతూ నాతోపాటు చదివిన నాతోటి విద్యార్థులు ఆహ్వానం వరకు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నా స్నేహితుల అభినందనలు సహాయ సహకారాలు ఇలానే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్ని అన్నారు. నాతోటి చదువుకున్న విద్యార్థులలో నా స్నేహితులు నలుగురు దేవస్థానంలో సెక్యూరిటీ గార్డ్ లు గా వివిధ శాఖ లలో పనిచేస్తున్నారని వారికీ వయసు కూడా పైపడి పోయిందని వారి ఆరోగ్యం వయసు దృష్టిలో ఉంచుకొని ఆలయంలోనే మరో శాఖ లో ఉద్యోగం లోనిర్వహించుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలానే నేను చదువుకున్న ఈ పాఠశాలను అభివృద్ధికి తన ధనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో జిఎంఆర్ సుబ్రహ్మణ్యం, షాకీర్ ఆలీ,హరీష్ రాయల్,, నాగ శేషు, ప్రసాద్ స్వామి, బాల,అన్నపూర్ణ శ్రీధర్, మధు, శేఖర్ నాయుడు, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# మొంధా సైక్లోన్ ఫైటర్' అవార్డు రావడం గర్వంగా ఉంది

**తాహసిల్దార్ కార్యాలయంలో ఏ.ఈ. కిరణ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన ఎమ్మార్వో**





**కావలి: పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్ ) నవంబర్ 3**

'మొంధా' తుఫాను నేపథ్యంలో కావలి మండలంలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కావలి మండల జల వనరుల శాఖ ఏ.ఈ. జంపాని కిరణ్ కుమార్ ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో "మొంధా సైక్లోన్ ఫైటర్" అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ పి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారుల సమక్షంలో ఇరిగేషన్ ఏ.ఈ. కిరణ్ కుమార్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మొంధా' తుఫాను సమయంలో కావలి మండలంలో చెరువులు, కాలువలు, నిండు నిండుకుండల్లా ఉన్న సమయంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం , జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ఇరిగేషన్ శాఖ సమర్థవంతంగా తుఫాను నష్టాన్ని తగ్గించగలిగిందని తెలిపారు. కిరణ్ కుమార్ కి ఇటువంటి అవార్డు రావడం చాలా గర్వకారణంగా ఉందని ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉత్తమమైన అవార్డులు అందుకోవాలని ఈ సందర్భంగా ఆకర్షించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ లలిత ,వెలుగు డిపార్ట్మెంట్ పి.వి కృష్ణారావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ అధికారిని ఎం సుధామయి, అంగన్వాడి సూపర్వైజర్ కృపమ్మ, మరియు విఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ పరిపాలన అధికారి సరస్వతమ్మ ఆకస్మిక మృతి

**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 03**



జ్యుడీషియల్ డిపార్ట్మెంట్లో పరిపాలన అధికారిగా పనిచేసి పదవీ విరమణ చెందిన సరస్వతమ్మ గుండెపోటుతో సోమవారం మధ్యాహ్నం చిత్తూరు వద్ద ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించారు. కాగా ఆమె అంత్యక్రియలు స్థానిక పాతపేట రజక వీధిలో మంగళవారం మధ్యాహ్నం ఆమె స్వగృహం వద్ద జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.ఆమె కుటుంబ నేపద్యానికి వస్తే ఆమె భర్త కన్నయ్య గిరిజన సంక్షేమ శాఖా కార్యాలయంలో ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ చెందారు.కుమార్తె తిరుపతిలో స్థిరపడ్డారు, కుమారుడు హైదరాబాదులో ఒక ప్రైవేట్ బ్యాంకు మేనేజర్ గా పని చేస్తున్నారు.సరస్వతమ్మపుంగనూరు,పలమనేరు చిత్తూరు కోర్టులలో వివిధ హోదాలలో పనిచేసి పరిపాలన అధికారిగా పదవీ విరమణ చెందారు. ఆమె చిత్తూరు జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘంలో కార్యవర్గ సభ్యురాలుగా విశేషమైన సేవలు అందించారని,గిరిజనుల అభ్యున్నతి కోసం ఆమె స్వచ్ఛందంగా కృషి చేశారని ఆమె మృతి సమాజానికి తీరని లోటు అని,ఆమె ఆకస్మిక మృతి పట్ల జిల్లా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కెవి. రమణ,సిపి ప్రకాష్, కౌన్సిలర్ కేఎం. నాగరాజు,కార్యవర్గ సభ్యులు తిరుమలరావు, యువరాజు,నేతాజీ, డాక్టర్ అరుణ్,సురేష్ తదితరులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

# బైయర్స్ మార్కెట్ విజయవాడ రియల్ ఎస్టేట్

**విజయవాడ, నవంబర్ 3, పెన్ పవర్:** కృష్ణా నది ఒడ్డున ప్రశాంతంగా ఉండే విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యరాజధాని. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ సెక్టార్ 2025లో విశాఖపట్నం, గుంటూరు తర్వాత మూడో స్థానంలో నిలుస్తోంది విజయవాడ. రెంటల్‌మార్కెట్‌లో హై డిమాండ్ చూపిస్తోంది. ఇళ్లు,స్థలాల ధరలు హైదరాబాద్‌తో పోలిస్తే 30-40% తక్కువ ఉంటాయి. కానీ రెంటల్స్ ఇతర నగరాలతో సమానం.పెనమలూరు వైపు 3 సంవత్సరాల్లో 65శాతం పెరుగుదలకనిపించింది. నివాసాలకు ఈ ప్రాంతం చాలా ఉత్తమంగా ఉంటుంది. కంకిపాడులో 30.8 శాతం పెరుగుదల కనిపించింది. ఇది కమర్షియల్ పెట్టుబడులకు అనుకూలం. బెంజ్ సర్కిల్, గన్నవరం, మంగళగిరి ప్రైమ్‌లొకేషన్లుగా మారాయి. అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ ప్రాపర్టీలకు కేంద్రంగా ఉన్నాయి. ఉండవల్లి, తాడేపల్లిలో విల్లాలకు డిమాండ్ పెరిగింది.ప్రస్తుతం అపార్టుమెంట్లలో ఎస్ఎఫ్టీకి రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకూ అమ్ముతున్నారు. ప్రదేశాన్ని బట్టి. పెరుగుతోంది. గన్నరవం వైపు అయితే ఏడు వేల వరకూ చెబుతున్నారు. విల్లాల్లో రూ.ఎనిమిది వేల వరకూ ఎస్ఎఫ్టీ పలుకుతున్నాయి. ఏడాది పదిహేను శాతం వరకూధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కంకిపాడులో కమర్షియల్ కాబట్టి ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఎస్ఎఫ్టీ ఏడు వేల వరకూ చెబుతున్నారు.2025లో విజయవాడ రియల్ ఎస్టేట్ 'బైయర్స్ మార్కెట్'గా మారి, హై ROI (10-15%) అందిస్తోంది. అమరావతి బ్యాకప్‌తో ఇది దక్షిణ భారతదేశంలో టాప్ డెస్టినేషన్ అవుతుందని అంచనా.

# అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

**విజయవాడ, నవంబర్ 3, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్‌తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్రకార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్పయి ఏళ్ల పాటు అధికారంలోకొనసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణరాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లుముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడినతర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు.ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మొహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలేనవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైనవిషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

# 95 ఏళ్ళ వయసు..

## ఏళ్లుగా దివ్యాంగులకు అన్నదానం, ఆర్థిక సాయం..

**శ్రీకాకుళం, నవంబర్ 3, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలోని కాశిబుగ్గ లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పదిమంది దాకా దుర్మరణం చెందారు. ఇందులో చిన్న పిల్లలుకూడా ఉన్నారు.. ఇక ఈ ప్రమాదం నేపథ్యంలో రకరకాల విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎక్కడో మారుమూల కాశీబుగ్గ ప్రాంతంలో ఈ తరహా సంఘటన జరగడానికి కారణం ఏంటి? పూర్తిగా ప్రైవేటు వ్యక్తినిర్మించిన ఈ ఆలయానికి ఈ స్థాయిలో జనం ఎందుకు వచ్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి.కార్తీక మాసం కావడంతో వెంకటేశ్వర స్వామి గుడికి భక్తులు భారీగా వచ్చారు. వాస్తవానికి ఈ ఆలయం2023 లో నిర్మాణం పూర్తయింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన 90 సంవత్సరాల హరి ముకుంద పండ ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈయనకు 50 ఎకరాల భూమి ఉంది. పది ఎకరాల్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. హరి ముకుంద్ రాజ వంశానికి చెందినవాడు. ఈయన ఒకసారి తిరుమల తిరుపతి వెళ్లారు.. స్వామివారిని దర్శనం చేసుకునే క్రమంలో ఈయనకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత అతనే పది కోట్ల వ్యయంతోఆలయాన్ని నిర్మించాడు. 2023లో ఈ ఆలయం అందుబాటులోకి వచ్చింది. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్స్ ఈ గుడి గురించి రకరకాల వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వదిలారు. దీంతో ఈ గుడిగురించి చాలామంది తెలుసుకొని.. ఈ ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని వచ్చారు. పైగా కార్తీక మాసం కావడంతో భక్తులు అధికంగా వచ్చారు. ఇదే సమయంలో ఆలయంలో నిర్మించిన రెయిలింగ్‌కూలిపోయింది. దీంతో భక్తులు ఒకరి మీద ఒకరు పడి తొక్కిసలాట చోటు చేసుకుంది..ఈ ప్రమాదంలో 10 మంది దుర్మరణం చెందారు.కాశీ బుగ్గ ఆలయ ధర్మకర్త పేరు హరి ముకుంద్ పండ వెంకటేశ్వర స్వామికి పరమభక్తుడు. ప్రతి సోమవారం అంధులు, దివ్యాంగులకు అన్నదానం చేస్తారు. ఒక్కొక్కరికి ?300 చొప్పున ఆర్థిక సాయం చేస్తారు. కొందరికి అయితే చేయడానికి ఒకసారి ఐదు నుంచి పదివేల వరకు చెక్కులు ఇస్తారు. హరిముకుంద తల్లికి దాదాపు 50 ఎకరాల వరకు భూమి ఉంది. ఇందులో కొబ్బరి, మామిడి, జీడి మామిడి తోటలు ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో దాతృత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్టు హరి ముకుంద పలుఇంటర్వ్యూలలో వెల్లడించారు. ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .. ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదన్నారు.

# ఇంద్రప్రస్థగా న్యూఢిల్లీ...

**న్యూఢిల్లీ, నవంబర్ 3, పెన్ పవర్:**దేశ రాజధాని ఢిల్లీ పేరు మారే చాన్స్ ఉందా? ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలంటూ ఇప్పటికే విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. లేటెస్టుగా భారతీయ జనతా పార్టీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ ఇదే డిమాండ్ చేశారు.

దేశ రాజధాని ఢిల్లీ. వందల వేల ఏళ్ల చరిత్ర ఉన్న చారిత్రక నగరం. మనకు స్వాతంత్ర్యం రాకముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీషర్లు, అంతకుముందు మొఘల్స్, అంతకుముందు ఢిల్లీ సుల్తానేట్, ఇంకా ముందు పృధ్వీరాజ్ చౌహాన్ లాంటి రాజపుత్ర వీరులు ఢిల్లీ రాజధానిగా పరిపాలించారు. చరిత్ర పొరలను తవ్వుకుంటూ వెళితే, ఇది మహా భారత కాలానికి చేరుతుందని చెబుతారు. భారతంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ ఇదేనని హిందువుల నమ్మకం.ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, అది మన దేశ చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని బీజేపీ ఎంపీ ఖండేల్వాల్ చెబుతున్నారు. ఓల్డ్ ఢిల్లీ రైల్వేస్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈమేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మహా భారత కాలంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ ఇప్పటి ఢిల్లీ నగరంగా మారిందని హిందూ సంఘాలు చెబుతున్నాయి.ఢిల్లీ పేరు మార్పు డిమాండ్‌కు మద్దతుగా వాళ్లు కొన్ని రీజన్లు చెబుతున్నారు. యమునా తీరంలో ఇంద్రప్రస్థ నగరం నిర్మాణం జరిగిందని, పాండవుల కోసం దేవశిల్పి విశ్వకర్మ దీన్ని నిర్మించారని మహా భారతం చెబుతోంది. ఇక ఢిల్లీలోని పురానా ఖిల్లా ప్రాంతమే ఇంద్రప్రస్థ అని హిందుత్వ సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. ఢిల్లీ నగర మూలాలు ఇంద్రప్రస్థలో ఉన్నాయనే వాదనను వాళ్లు ముందుకు తెస్తున్నారు. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, దేశ చారిత్రక, సాంస్కృతిక మూలాలను కాపాడవచ్చనే వాదన వినిపిస్తున్నారు ఇప్పుడు ఢిల్లీలో బీజేపీ అధికారంలో ఉంది. అటు కేంద్రాన్ని కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పరిపాలిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలనే డిమాండ్‌పై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎంపీ, ఎమ్మెల్యే

**విజయవాడ, నవంబర్ 3, పెన్ పవర్:**
టీడీపీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య వివాదం చెలరేగింది బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. సై అంటే సై అంటూకయ్యానికి కాలు దువ్వారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ చిన్ని డబ్బులు తీసుకున్నారంటూ ఎమ్మెల్యే కొలికపూడి చేసిన తీవ్ర ఆరోపణలు కలకలం రేపాయి.వీరిద్దరి తీరు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈక్రమంలో వీరి వివాదం పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. వారిద్దరికి క్రమశిక్షణ కమిటీ నుంచి పిలుపొచ్చింది. ఈ నెల 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ కేశినేనిచిన్నిలకు ఆదేశాలు అందాయి. 4వ తేదీన ఉదయం 11 గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకావాలని ఎమ్మెల్యే కొలికపూడికి, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలనిఎంపీ కేశినేని చిన్నికి సమాచారం పంపింది టీడీపీ కేంద్ర కార్యాలయం. అంతేకాదు.. అనుచరులతో కాకుండా సింగిల్ గానే రావాలని సమాచారం పంపింది.గత ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించేందుకు విజయవాడ ఎంపీకేశినేని చిన్ని రూ.5కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి సంచలన ఆరోపణలు చేశారు. వాటి బ్యాంకు స్టేట్‌మెంట్లు ఇవే అంటూ తన వాట్సప్ స్టేటస్‌లో పెట్టడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు మరికొన్నివివాదాస్పద పోస్టులు సైతం తన స్టేటస్‌లో పెట్టారాయన.తన మీద కొలికపూడి చేసిన ఆరోపణలపై అంతే ఘాటుగా స్పందించారు ఎంపీ చిన్ని. తాను వైసీపీ నేతలతో అంటకాగే నాయకుడిని కానన్నారు. నిఖార్సైన టీడీపీనాయకుడినని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను విమర్శించే వాళ్లను తాను శత్రువుల్లానే చూస్తానన్నారు. 12 నెలల వరకు నన్ను దేవుడు అన్నాడు, ఇప్పుడు దెయ్యం అని ఎందుకంటున్నాడోకొలికపూడినే సమాధానం చెప్పాలన్నారు.కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మదనపడుతోంది. పార్టీలో కీలక నేతలు, పైగా పదవుల్లో ఉన్న వారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం.. వీధికెక్కడంపై సీరియస్‌గా ఉంది హైకమాండ్. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా గీత దాటితే అసలు సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి హెడెక్‌గా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మధన పడుతోంది. పార్టీలో కీలక నేతలు పదవుల్లో ఉన్నవారు ఒకరి మీదమరొకరు తీవ్ర విమర్శలు చేసుకోవడంపై సీరియస్‌గా ఉంది హైకమాండ్. లేటెస్ట్‌గా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారుచంద్రబాబు.ఇక మీదట ఎవరైనా కట్టు తప్పితే అసలు సహించేది లేదని హెచ్చరించారు. పార్టీనే సుప్రీం అని..ఎవరూ కూడా పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్నఅప్పటికి మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని బాబు సీరియస్ వార్నింగే ఇచ్చేశారు. అయితే ఇప్పటికే అటు కొలికపూడి..ఇటు కేశినేని చిన్ని సైలెంట్ అయిపోయారు. టీడీపీ అధిష్టానం కోరుకున్నది కూడా ఇదే. ఇంటర్నల్‌గా ఎన్ని సమస్యలు ఉన్నా రచ్చకెక్కొద్దనే చెప్పుకుంటూ వస్తోంది పార్టీ హైకమాండ్. ఒకరి కామెంట్స్‌కు మరొకరు రియాక్ట్ అవడం అంతా అయిపోయింది. ఆ తర్వాత పార్టీ పెద్దలు సీరియస్‌గా ఉన్నారన్నవార్తలతో ఆ ఇద్దరు నేతల కామ్ అయిపోయారు.అయినా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వంఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. ఇద్దరి అభిప్రాయలను తనకు ఒక లేఖ రూపంలో ఇవ్వాలన్న బాబు..లండన్ టూర్ నుంచి వచ్చిన తర్వాత ఆ ఇద్దరిని పిలిచి మాట్లాడుతానని చెప్పారట. వాళ్లిద్దరి పిలిచిమాట్లాడటం కంటే ముందే..ఇండైరెక్ట్ వార్నింగ్స్‌తోనే లైన్‌లోనే పెట్టే ప్రయత్నం చేస్తున్నారట చంద్రబాబు.అయినా తీరు మారకపోతే పిలిచి మాట్లాడి..స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని భావిస్తున్నారట. అందుకే తిరువూరుపంచాయితీని స్మూత్‌గా డీల్ చేస్తున్నారని అంటున్నారు. ఉన్నఫళంగా ఏ నేత మీద ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా ..చెప్పాల్సింది చెప్పి..తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. సేమ్‌టైమ్ పార్టీలో వరుస పరిణామాలు, నేతల టంగ్ స్లిప్‌పై కూడా అలర్ట్ అయిన చంద్రబాబు..ఇక నుంచి వారంలో ఒక రోజు పార్టీ కోసం కేటాయించేందుకు రెడీ అవుతున్నారట.ఇదే విషయాన్ని లీడర్లకు చెప్పినట్లు తెలుస్తోంది. వీక్లీ వన్స్ డే మొత్తం పార్టీ కోసమే సమయం ఇస్తామని పార్టీని మరింత పటిష్టం చేయడానికి కోఆర్డినేట్ ఇంపార్టెంట్ అని చెప్పినట్లు తెలుస్తోంది. తాను ప్రతీ వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటాననిచెప్పారట బాబు. లోకేశ్ కూడా పార్టీ కోసం వారంలో ఒక రోజు టైమ్ ఇస్తారని కూడా చంద్రబాబు అన్నట్లు చెబుతున్నారుపార్టీనే సుప్రీం అని.. ఎవరూ పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సినప్రయత్నం చేస్తానన్న బాబు.. అప్పటికీ మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని సీరియస్ వార్నింగే ఇచ్చేశారు.

# పోయిన చుట్టే వెతుక్కొనే పనిలో వైసీపీ



**కడప, నవంబర్ 3, పెన్ పవర్:**
సొంత జిల్లాలో పట్టు కోల్పోయిన సీట్లపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు వైసీపీ అధినేత జగన్. కడప జిల్లాలో ఓడిన సీట్లలో మార్పులు స్టార్ట్ చేశారు. రాబోయే ఎన్నికలకు ఇప్పటినుంచే రంగం సిద్ధం చేస్తున్నారు.అందులో భాగంగా మైదుకూరులో జగన్ కొత్త తరహా వ్యూహం రచిస్తున్నారట. ఆ స్థానంలో తిరిగి గెలిచేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్న అధినేత గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. అయితే మైదుకూరునియోజకవర్గం కడప జిల్లా రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్.మైదుకూరు మొదటి నుంచి కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీకి బాగా పట్టున్న ప్రాంతం. ఇక్కడ మొన్నటి ఎన్నికల్లో మినహా..గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచినవారంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి కాకుండా బీసీలో యాదవ సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు పట్టం కట్టారుమైదుకూరు ప్రజలు.మైదుకూరు నుంచి సుధాకర్ యాదవ్ మొదటి సారి ఎమ్మెల్యేగా గెలవడంతో అదే స్థాయి వ్యక్తిని..అదే సామాజిక వర్గం నేతను పోటీలోకి దింపాలన్న ఆలోచనలో జగన్ ఉన్నట్టు తెలుస్తోంది. కడపపార్లమెంట్‌లో ఏడు స్థానాల్లో వైసీపీ నుంచి ఒక్క స్థానంలో కూడా బీసీని నిలబెట్టలేదు. కడప మైనార్టీలకు అడ్డా కావడంతో అక్కడ మైనార్టీలకు ప్రయారిటీ ఇస్తూ వస్తున్నారు జగన్.ఇక మిగిలిన అన్ని స్థానాల్లోనూ రెడ్డిసామాజిక వర్గానికే టికెట్లు కేటాయించారు. మైదుకూరు నుంచి కూటమి తరుపున బీసీ ఎమ్మెల్యే గెలవడంతో ఆ స్థానంలో వైసీపీ నుంచి బీసీకే అవకాశం ఇచ్చే ఆలోచన చేస్తున్నారట జగన్. దీంతో జిల్లాలో బీసీలకుఅవకాశం కల్పించినట్లు అవడంతో పాటు..మైదుకూరులో టీడీపీని దెబ్బకొట్టొచ్చనే ప్లాన్‌లో ఉన్నారట వైసీపీ అధినేత.మైదుకూరు నుంచి బీసీని బరిలోకి దింపే క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేరు ప్రముఖంగావినిపిస్తోంది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా మైదుకూరు పరిధిలోనే ఉండటం..గత ప్రభుత్వ హయాంలో జిల్లా ప్రజలకు సుపరిచితుడు కావడం ఆయనకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారట. జగన్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో పాటు జగన్ కోటరీలో కీలక నాయకుడిగా రమేష్ యాదవ్‌కు పేరుంది. ఈ క్రమంలోనే మైదుకూరుపై రమేష్ యాదవ్ కాన్సన్‌ట్రేషన్ పెరిగిందని అంటున్నారు.ఇప్పటినుంచే గ్రౌండ్‌ప్రిపరేషన్ స్టార్ట్ చేశారని సొంత పార్టీ నేతల్లో టాక్ నడుస్తోంది. మరోవైపు ప్రొద్దుటూరు రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డితో రమేష్ యాదవ్‌కు పొసగడం లేదట. ఇప్పటికే పలుమార్లు జగన్ ప్రభుత్వహాయాంలో ఇద్దరి నేతల పంచాయితీ హైకమాండ్ దృష్టికి చేరింది. రాచమల్లు, రమేష్ యాదవ్ మధ్య ఆ గ్యాప్ ఇంకా సెట్ కానట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో మైదుకూరుపై దృష్టి పెట్టిన జగన్..పుట్టా సుధాకర్‌యాదవ్‌కు పోటీగా రమేష్ యాదవ్‌ను బరిలోకి దింపితే సరైన పోటీ ఉంటుందని భావిస్తున్నారట. ఇలా ప్రొద్దుటూరులో అంతర్గత పోరుకు చెక్ పెట్టడంతో పాటు మైదుకూరులో బీసీ వర్సెస్ బీసీగా రాజకీయంచేయొచ్చన్నది జగన్ ప్లాన్ అంటున్నారు. రమేష్ యాదవ్‌కు కడప ఎంపీ అవినాష్ ఆశీసులు కూడా ఉండడంతో ఈ టర్మ్ మైదుకూరు టికెట్ ఆయనకే దక్కబోతోందన్న ప్రచారం ఊపందుకుంది. మైదుకూరు బరిలో రమేష్ యాదవ్‌ను దింపితే రఘురామిరెడ్డిని ఎలా సంతృప్తి పరుస్తారనేది వేచి చూడాలి.

# ఫీల్డ్ విజిట్లు... సమీక్షలు

**ఏలూరు, నవంబర్ 3, పెన్ పవర్:**
ప్రతిపక్షంలో ఉంటేనే విమర్శిస్తారు. ఫీల్డ్ విజిట్‌లు అంటూ హడావుడి చేస్తారు. అధికారంలోకి వచ్చేసరికి ఇవేమి ఉండవా? జనం బాధలు పవన్‌కు పట్టవా? అంటూ వైసీపీ పలుసార్లు పవన్‌ను అటాక్ చేసి తీరు ఇది. కానీమొంథా తుపాన్ సందర్భంగా సేనాని ఫీల్డ్ విజిట్లు చేశారు. రైతులను పరామర్శించారు. అలాగే ఆలయాల సందర్శన చేసి వార్తల్లో నిలిచారు. పవన్ కల్యాణ్..ఏపీ డిప్యూటీ సీఎం. అంటే సీఎం తర్వాత అంతటి పోస్ట్‌గాచెబుతుంటారు. పైగా కూటమిలో కీరోల్. అందుకు తగ్గట్లుగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రయారిటీ ఇస్తున్నారు. పవన్ కూడా తన శాఖల వ్యవహారాలనుచూసుకుంటూనే.. పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఫీల్డ్ విజిట్లు చేసి జనం దృష్టిని ఆకర్షించారు.ఓవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు పవన్ గ్రౌండ్ లెవల్‌లో పర్యటించిజరిగిన నష్టంపై ఆరా తీశారు. అయితే పవన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనం సమస్యలు అంటూ గళమెత్తి..అపోజిషన్‌లోకి వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారని పలుసార్లు వైసీపీ విమర్శిస్తూ ఉంటోంది. అయితేతనదెప్పుడూ జనం బాటే అని ప్రూవ్ చేస్తున్నారు పవన్. కూటమి ప్రభుత్వంలోని లోటుపాట్లపై కూడా అప్పుడప్పుడు తన వాయిస్ వినిపిస్తున్నారు.పవన్ వెండి తెరమీద పవర్ స్టార్. తమ అభిమాన నటుడిని నేరుగాచూడాలని..ఆయన మాట వినాలని కోరుకునే ఫ్యాన్స్ కోకొల్లలు. ఈ క్రమంలోనే పవన్ క్షేత్రస్థాయి పర్యటనలు పెట్టుకోవడానికి ఇష్టపడరు. ఫీల్డ్‌కు వెళ్తే జనం గుమిగూడటం..అధికారుల హడావుడి..అంతా సినిమా స్టార్‌వచ్చినట్లుగానే హంగామా ఉంటుందని గతంలో పలు గ్రౌండ్ లెవల్ విజిట్లను క్యాన్సిల్ చేసుకున్నారు.తాను జిల్లాల పర్యటనకు వెళ్తే..సెల్ఫీలు, ఫ్యాన్స్ స్లోగన్స్‌తో ఇష్యూ సైడ్ ట్రాక్ పడుతుందని..అధికారులతో మాట్లాడిసమస్యలపై ఆరా తీసేవారు. దీంతో అటు వైసీపీకి టార్గెట్ అయిపోయారు పవన్. జనసేనాని అని చెప్పుకునే పవన్‌కు కూటమి ప్రభుత్వంలో సమస్యలు కనిపించడం లేదా అంటూ ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శలుచేస్తున్నారు. దీంతో అటు ఫ్యాన్స్ హంగామాకు..ఇటు వైసీపీ విమర్శలకు చెక్ పెడుతూ..గ్రౌండ్ లెవల్‌లో పర్యటించారు పవన్.రాజకీయ తెరపై జనసేనానిగా పవన్ పవర్ ఫుల్ లీడర్. ఉప ముఖ్యమంత్రిగా అధికారబాధ్యతలు మోస్తూనే ఆయన జనాలతో మమేకం అవుతున్నారు. ఇలా ఆయన సినీ జీవితం ప్రజా జీవితం రెండింటినీ జాగ్రత్తగా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తుంటారు. మొంథా తుఫాన్ బాధితులను పరామర్శించేందుకుపర్యటన పెట్టుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తనను కలిసిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకున్న పవన్..రైతులతో నేరుగా మాట్లాడి అండగాఉంటామని భరోసా ఇచ్చారు. పొలంలోకి దిగి పంట దెబ్బతిన్న పరిస్థితులను గమనించారు. ఈ పర్యటన మొత్తం రైతుల సాధక బాధలు వినడంతోనే సాగింది.డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయి పర్యటనలో ఎక్కువ సేపు గడపటం,నీళ్లు, బురదను లెక్క చేయకుండా పొలాల్లో తిరగడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. పవన్ పర్యటన అంటే లేనిపోని హడావుడి ఉంటుందని విమర్శిస్తూ ఉంటుంది వైసీపీ. ఇప్పుడు పవన్ ఫీల్డ్ విజిట్‌పై కూడా ట్రోల్స్‌చేస్తున్నారు. కానీ సేనాని పర్యటనలో ఎక్కడా హంగామా కనిపించలేదని అంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోడానికి పవన్ చూపిన చొరవ రైతులను ఆకట్టుకుందని అంటున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో ఆధ్యాత్మిక పర్యటన..ఆ తర్వాత రోడ్డు పక్కన కూరగాయలు, కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకునే వ్యాపారులను పవన్ పలకరించారు.ఎంత సినీ స్టార్ అయినా..పూర్తిగా పొలిటికల్ లీడర్‌గా..బాధ్యతాయుతమైన డిప్యూటీ సీఎం పోస్ట్‌లో పవన్ చూపించిన చొరవ..రైతులను ఎంతగానో ఆకట్టుకుందట. పవన్ గ్రౌండ్ లెవల్ టూర్‌పై జనసేన క్యాడర్ కూడా హ్యాపీగా ఉందట. వైసీపీ విమర్శలకు చెక్ పెట్టేలా తమ అధినేత రైతులనుపరామర్శించడం.. ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంపై హ్యాపీగా ఫీల్ అవుతున్నారట. మొత్తం మీద పవన్ ఫీల్డ్ విజిట్లు..వైసీపీ విమర్శలకు చెక్ పెట్టినట్లు అయిందన్న టాక్ అయితే వినిపిస్తోంది.

## కుల్దీప్‌ను ఇండియాకు పంపించేశారు.. ఆస్ట్రేలియాతో చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు దూరం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా చివరి రెండు మ్యాచ్ లకు టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ దూరమయ్యాడు. నవంబర్ 14 నుంచి ఇండియా- సౌతాఫ్రికా జట్ల మధ్య జరగనున్న టెస్ట్ సిరీస్ కోసం ఈ స్టార్ స్పిన్నర్ ను ఇండియా టీ20 జట్టు నుంచి రిలీజ్ చేశారు. ఇండియా ఎ, సౌతాఫ్రికా ఎ జట్ల మధ్య జరగబోయే రెండో అనధికారిక టెస్ట్ లో కుల్దీప్ ఆడనున్నాడు. రెండో టెస్ట్ నవంబర్ 6 నుంచి 9 మధ్య బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరుగుతుంది. సౌతాఫ్రికాతో సిరీస్ కు ముందు ఈ మ్యాచ్ ఈ లెఫ్టర్మ్ స్పిన్నర్ కు ప్రాక్టీస్ గా ఉంటుంది.

“బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సౌతాఫ్రికా ఏ తో జరిగే రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ ఆడడం కోసం.. ఆస్ట్రేలియాలో జరుగుతున్న టీ20 సిరీస్ నుండి కుల్దీప్ యాదవ్‌ను విడుదల చేయాలని భారత జట్టు యాజమాన్యం రిక్వెస్ట్ చేసింది. రెండవ నాలుగు రోజుల మ్యాచ్ నవంబర్ 6న ప్రారంభమవుతుంది “. అని బీసీసీఐ ఆదివారం (నవంబర్ 2) ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో కుల్దీప్ 12 వికెట్లు తీసి అద్భుతంగా రాణించాడు. కుల్దీప్ స్థానంలో ఇంకా ఎవరినీ ఎంపిక చేయలేదు. జట్టులో వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్, సుందర్ ఉన్నారు. ఇరు జట్ల మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. శుక్రవారం (అక్టోబర్ 31) మెల్ బోర్న్ వేదికగా జరిగిన రెండో టీ20లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరు జట్ల మధ్య మూడో టీ20 ఆదివారం (నవంబర్ 2) జరిగితే ఇండియా 5 వికెట్ల తేడాతో ఘన విజయంసాధించి 1-1 తో సమం చేసింది. నవంబర్ 6 న నాలుగో టీ20, నవంబర్ 8న చివరిదైన ఐదో టీ20 జరుగుతుంది.

**ఆస్ట్రేలియాతో నాలుగు, ఐదు టీ20లకు భారత జట్టు:**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్ ), తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకుతోన్ సింగ్, వాషింగ్ సుందర్,

**దక్షిణాఫ్రికా ‘ఏ’ తో జరిగే రెండో టెస్ట్ కు భారత ‘ఏ’ జట్టు:**

రిషబ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్, హర్ష్ దూబే, తనుష్ కోటియన్, మానవ్ సుతార్, ఖలీల్ అహ్మద్, గుర్నూర్ దే బ్రర్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, కుల్దీప్ యాదవ్

## టీమిండియా పేసర్లకు భారీ నగదు.. రేణుక, క్రాంతి గౌడ్‌కు రూ.కోటి నజరానా



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాపై విజయం సాధించి తొలిసారి వరల్డ్ కప్ టైటిల్ సొంతం చేసుకున్న టీమిండియా తమ కలను సాకారం చేసుకుంది. వరల్డ్ కప్ జట్టులో భాగమైన టీమిండియా ఫాస్ట్ బౌలర్లు రేణుకా సింగ్ ఠాకూర్, క్రాంతి గౌడ్ లకు తమ రాష్ట్ర ప్రభుత్వాలు భారీ నజరానా ప్రకటించాయి. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సోమవారం (నవంబర్ 3) సిమ్లా జిల్లాకు చెందిన మహిళా క్రికెట్ ప్రపంచ కప్ విజేత రేణుకా సింగ్ ఠాకూర్ కు కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించారు. వరల్డ్ కప్ ఫైనల్లో రేణుక పొదుపుగా బౌలింగ్ చేసింది. వికెట్ తీయకున్నా 8 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 28 పరుగులు మాత్రమే ఇచ్చింది.

ఫైనల్లో దక్షిణాఫ్రికాపై భారత్ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ రేణుకతో ఎనిమిది నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడి ఆమెకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఆదివారం రాత్రి మ్యాచ్ మొత్తం చూశానని ఆయన తెలిపారు. “హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తరపున మీకు కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ఇవ్వాలని మేము నిర్ణయించుకున్నాము. మీరు వివిధ క్రికెట్ సంఘాల నుండి అనేక గౌరవాలను అందుకుంటారు. కానీ ఈ బహుమతిని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది”. అని ఆయన అన్నారు.

భారత మహిళా క్రికెట్ ఫాస్ట్ బౌలర్ క్రాంతి గౌడ్‌కు సైతం ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది.

ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ఛతర్‌పూర్ స్టార్ బౌలర్ క్రాంతి గౌడ్‌కు రూ. కోటి రూపాయలను ప్రకటించారు. వరల్డ్ కప్ లో క్రాంతి అత్యుత్తమ ప్రదర్శనకు గాను ఇండియా తొలి వరల్డ్ కప్ గెలవడంతో ఆమె చేసిన కృషికి ఈ నగదు దక్కింది. “మధ్యప్రదేశ్ కుమార్తె దేశానికి గౌరవం తెచ్చిపెట్టడమే కాకుండా లక్షలాది మంది బాలికలకు స్ఫూర్తి దీపాన్ని వెలిగించింది” అని ముఖ్యమంత్రి సోషల్ మీడియాలో క్రాంతిని హృదయపూర్వకంగా అభినందించారు. ఫైనల్లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన క్రాంతి కౌడ్ 16 పరుగులు ఇచ్చింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆదివారం (నవంబర్ 2) ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో సౌతాఫ్రికాపై ఇండియా 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి వరల్డ్ కప్ టైటిల్ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. షెఫాలీ 87 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచింది. లక్ష్య ఛేదనలో సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ వీరోచిత సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్ రౌండ్ షోతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. షెఫాలీ వర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు లభించాయి.

## 21 మ్యాచ్‌ల్లో డకౌట్ అన్నావు కదా..ఇప్పుడిలా చేశావేంటి..? శాంసన్‌కు హ్యాండ్ ఇచ్చిన గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఓపెనర్, వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ టీ20ల్లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడనుకుంటే మరోసారి బిగ్ షాక్ తగిలింది. ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి రెండు టీ20 మ్యాచ్ లాడిన సంజు.. మూడో టీ20లో బెంచ్ కు పరిమితమయ్యాడు. శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం దక్కింది. తొలి టీ20లో బ్యాటింగ్ ఆడే అవకాశం శాంసన్ కు రాలేదు. రెండో టీ20లో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయాడు. దీంతో శాంసన్ ను తుది జట్టు నుంచి తప్పించారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ శాంసన్ కు ఇచ్చిన భరోసా ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఆసియా కప్ ముందు సంజు శాంసన్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. “ఒకసారి గంభీర్ నా దగ్గరకు వచ్చి ఏమైంది అని అడిగాడు. దానికి నేను నాకు వచ్చిన అవకాశాలను పెద్ద స్కోర్లుగా మలచలేకపోతున్నాను అని గంభీర్ కు చెప్పాను. దానికి గంభీర్ నువ్వు వరుసగా 21 మ్యాచ్ ల్లో డకౌట్ అయినా జట్టు నుంచి తీసేయను అని సమాధానమిచ్చాడు. ఆ మాటలకు నాకు చాలా సంతోషాన్నిచ్చాయి. జట్టులో నా స్థానం సేఫ్ అని గుర్తించా. ఆ తర్వాత నుంచి గంభీర్ చెప్పిన మాటలతో నేను భారీ స్కోర్ చేయగలిగాను”. అని శాంసన్ చెప్పాడు. అయితే ఒక్క మ్యాచ్ విఫలం కాగానే శాంసన్ ను పక్కన పెట్టడంతో గంభీర్ హ్యాండ్ ఇచ్చాడనే విమర్శలు వస్తున్నాయి. ఓపెనర్ గా అద్భుతంగా రాణిస్తున్న శాంసన్ ను గిల్ రాకతో ఆసియా కప్ లో మిడిల్ ఆర్డర్ లో ఆడించారు. గంభీర్ టీమిండియా ప్రధాన కోచ్ గా వచ్చినప్పటి నుంచి శాంసన్ ఓ రేంజ్ లో ఆడుతున్నాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్ లో అలవోకగా సెంచరీలు బాదేస్తున్నాడు. ఓపెనర్ గా తన స్థానానికి ఎలాంటి ఢోకా లేదనుకున్న సమయంలో మిడిల్ ఆర్డర్ కు పంపేశారు. మిడిల్ లో ఒక ఖచ్చితమైన ఆర్డర్ లో ఆడనివ్వకుండా అతని ఏకాగ్రత చెడగొట్టారు. ఆస్ట్రేలియాతో ఒక్క మ్యాచ్ లో విఫలం కాగానే పక్కన పెట్టారు. శాంసన్ స్థానంలో జట్టులోకి వచ్చిన జితేష్ ఆస్ట్రేలియాపై మూడో టీ20లో రాణించాడు. 13 బంతుల్లోనే 22 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఘన విజయం సాధించింది. ఆదివారం (నవంబర్ 2) హెూబర్ట్ వేదికగా బెల్లెరివ్ ఓవల్ లో జరిగిన హాయ్ స్కోరింగ్ మ్యాచ్ లో టీమిండియా 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఆతిథ్య ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది. భారీ ఛేజింగ్ లో వాషింగ్ టన్ సుందర్ (23 బంతుల్లో 49: 3 ఫోర్లు, 4 సిక్సర్లు) అద్భుత క్యామియోతో పాటు మిగిలిన టీమిండియా బ్యాటర్లు తలో చేయి వేసి జట్టుకు విజయాన్ని అందించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో ఇండియా 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేసి గెలిచింది.

# శ్రీలీల.. ఎన్ని రోజులు ఇలా



ఒక హీరోయిన్ తొలి సినిమా ఫ్లాప్ అయితే.. మళ్లీ అవకాశాలు దొరకడం కష్టమే. కానీ శ్రీలీల విషయంలో మాత్రం దీనికి భిన్నంగా జరిగింది. తెలుగులో తన తొలి సినిమా ‘పెళ్ళి సంద-డి’ డిజాస్టర్ అయినా.. అందులో తన అందచందాలు, డ్యాన్సులు యూత్‌కు బాగా నచ్చేశాయి. దీంతో తెలుగులో శ్రీలీలకు మంచి ఛాన్సులే వచ్చాయి. అందులోనూ రెండో చిత్రం ‘ధమాకా’ పెద్ద హిట్టయి శ్రీలీల డ్యాన్సులకు ఇంకా మంచి పేరు రావడంతో ఆమె వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది.కెరీర్ ఆరంభంలోనే ఏకంగా మహేష్ బాబుతో ‘గుంటూరు కారం’లో జట్టు కట్టే ఛాన్స్ లభించింది. అది కాక స్కంద, భగవంత్ కేసరి లాంటి క్రేజీ ప్రాజెక్టుల్లో నటించే అవకాశం అందుకుంది శ్రీలీల. కానీ ‘ధమాకా’ తర్వాత కథానాయికగా ఆమెకు ఒక్కటంటే ఒక్క సక్సెస్ లేదు. పైగా ఆమె పాత్రలు రొటీన్ అయిపోతుండడం.. తన నటన తేలిపోతుండడంతో శ్రీలీల కెరీర్ డోలాయమానంలో పడేలా కనిపిస్తోంది.

ఒక్క ‘భగవంత్ కేసరి’లో తప్పితే శ్రీలీల పెర్ఫామెన్సుకి ఎందులోనూ ప్రశంసలు దక్కలేదు. ఆమెవి కూరలో కరివేపాకు తరహా పాత్రలుగానే ఉంటున్నాయి. హీరోతో రొమాన్స్, కామెడీ చేయడం.. పాటల్లో డ్యాన్సులేయడం.. ఇదీ వరస. మొదట్లో క్యూట్‌గా అనిపించిన తన పాత్రలు, నటన.. తర్వాత ప్రేక్షకులకు మొనాటనస్‌గా తోస్తున్నాయి. స్కంద, ఆదికేశవ, ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్, జూనియర్.. ఈ సినిమాలు వేటిలోనూ తన పాత్రకు ప్రాధాన్యం లేదు. నటన గురించి చెప్పుకోవడానికేమీ లేదు. ఆ జాబితాలోకి కొత్తగా ‘మాస్ జాతర’ కూడా వచ్చి చేరింది.

ఇందులో శ్రీలీల పాత్ర, నటన తేలిపోయాయి. అసలే రవితేజ మార్కు రొటీన్ మాస్ మసాలా సినిమా.. అందులో వీక్ క్యారెక్టర్ పడడంతో శ్రీలీల మినిమం ఇంపాక్ట్ కూడా వేయలేకపోయింది. కేవలం డ్యాన్సుల్లో మాత్రం ఆమె మెరిసింది. కానీ సరైన పాత్ర, పెర్ఫామెన్స్ లేకుండా ఎన్నాళ్లిలా పాటల్లో మెరుపులతో సరిపెడుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుధ కొంగర దర్శకత్వంలో రానున్న ‘పరాశక్తి’లో మ్మాత్రం ఆమె కొత్తగా అనిపించే, పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తన్నట్లు కనిపిస్తోంది. అదైనా ఆమె కెరీర్‌ను మారుస్తుందేమో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com